# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 109 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 20 - ఏప్రిల్ - 2025


### జపాన్‌లో రేవంత్‌రెడ్డి

# పర్యావరణ ప్రవచనం..

- కాలుష్యం భారీగా పెరిగి ఢిల్లీ నగరమే స్తంభించిపోయింది
- పార్లమెంట్, స్కూళ్లు, గవర్నమెంట్ ఆఫీసులు మూసేసిన్రు
- హైదరాబాద్‌లో కాలుష్యాన్ని కూడా అలాగే వదిలేద్దామా?
- ఢిల్లీ నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే ప్రకృతి క్షమిస్తుందా?
- జపాన్ తెలుగు సమాఖ్య ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, : జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. పర్యటనలో అప్పుల వేటలో పలువురు పెద్దలతో సమావేశాలు నిర్వహించిన ఆయన శనివారం ఓ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. జపాన్ తెలుగు సమాఖ్య 'తెలుగు వెలుగుల పండుగ సంబరాలు' పేరుతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి మనల్ని క్షమిస్తదా? ఈ రోజు మీ టోక్యో నగరం పొల్యూషన్‌ఫ్రీ సిటీ. మన దగ్గర ఢిల్లీలో పొల్యూషన్‌తోటి పార్లమెంట్, స్కూళ్లు, గవర్నమెంట్ ఆఫీసులు అన్నీ మూసేసిన్రు. అంతపెద్ద నగరాన్ని నిర్మించుకున్న తర్వాత కేవలం కాలుష్యం వల్ల ఢిల్లీ నగరమే స్తంభించే పరిస్థితుంటే మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? హైదరాబాద్ నగరాన్ని కూడా మనం కాలుష్యమైన నగరంగా అట్లే వదిలేద్దామా? అని అన్నారు. రేవంత్‌రెడ్డి మాటలపై సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చ జరుగుతున్నది.

#### మీరే కొట్టి మీరే ఏడుస్తరా?

జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగం వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. అత్త రెండు చేతులను విరగ్గొట్టిన కోడలు%ొ% అత్తకు నేను కాకపోతే ఇంకెవరు సేవ చేస్తరు..? నాకు బాధ్యత లేదా..! అన్నదట.. ఈ సామెత చెప్పినట్టే ఉంది.. సీఎం రేవంత్‌రెడ్డి తీరు అంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. నవ్విపోదురుగాక నాకేంటి. అన్నట్టుగానే రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు అని మండిపడుతున్నారు. ఇదేమి ఇచ్చంత్రముళ్లా అని పేర్కొంటూ కొందరు నెటిజన్లు ముక్కున వేలేసుకుంటున్నారు.

> కంచ గచ్చిబౌలి అటవీ విధ్వంసం సంగతేంటని నిలదీసిన నెటిజన్లు
> జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. పర్యటనలో అప్పుల వేటలో పలువురు పెద్దలతో సమావేశాలు నిర్వహించిన ఆయన శనివారం ఓ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

### కేసీఆర్ మరోసారి సీఎం కావడం

# చారిత్రక అవసరం : కేటీఆర్

- రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు..
- రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది.
- తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం
- తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని




హైదరాబాద్ : రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు.. తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది. కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్ర నగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు చేరారు. వారందరికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు. మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ.. కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆకాశ స్థాయికి తీసుకుపోయి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా.. మన నాయకుడు కేసీఆర్. ఈ రికార్డును ఎవరూ చెరపలేరు. కేసీఆర్ ఆనవాళ్లను

### మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో

# మనసు ఉప్పొంగింది

- నేడు చంద్రబాబు పుట్టినరోజు
- 75వ జన్మదినం వేళ శుభాకాంక్షల వెల్లువ
- ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన
- ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునరుద్ఘాటన




అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా జాతీయ స్థాయిలో నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు సైతం చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

### మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల

# నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

## మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను ప్రకటించిన మంత్రి లోకేశ్

- పరీక్షలు పూర్తైన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల
- రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మంత్రి నారా లోక్తేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.
- ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ప్రతి ఔత్సాహికుడికి మీ క్షణం వచ్చేసింది.




అమరావతి : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా మరో కీలక ప్రకటన చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఆయన తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ షెడ్యూలు ప్రకటించారు. ఈ రోజు ఉదయం 10 గంటలకు మేనిఫెస్టోలోని కీలక హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగాడీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. మే 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు: నేడే మెగా డీఎస్సీ ప్రకటన వెలువడనుంది. ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్?సైట్?లో సమాచారం అందు బాటులో ఉంచుతారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మంత్రి నారా లోక్తేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కర్నూలులో అత్యధికంగా 1,817 ఎస్జీటీలు ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను మిగతా..2లో

### ఐఎండీ వార్నింగ్..

## ఆ జిల్లాల్లో భారీ వర్షం..




- తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతారణ పరిస్థితులు ఉన్నాయి.
- పగలు భగ భగ మండే ఎండలు చుక్కలు చూపిస్తుంటే..
- సాయంత్రం అయ్యే సరికి కుండపోత వర్షం కురుస్తోంది.
- తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది.

### భారత్ నుంచి అమెరికాకు...

## ఊహించని రీతిలో తగ్గిన విమాన ఛార్జీలు

- ఈ వేసవిలో భారత్ నుంచి అమెరికాకు విమాన చార్జీల్లో అనూహ్య తగ్గుదల
- ముఖ్యంగా ముంబై నుంచి బయలుదేరే విమానాల ధరల్లో గణనీయమైన మార్పు
- గత ఏడాదితో పోలిస్తే ఏప్రిల్-జూన్ మధ్య సగటు ధరలు 5-8 శాతం తగ్గుదల
- మే మధ్య ప్రయాణానికి ముంబై-న్యూయార్క్ వన్-వే టికెట్ రూ. 37,000 వరకు లభ్యం.
- అమెరికా విధానాల ప్రభావమే కారణమని కొందరు విశ్లేషకులు అభిప్రాయం.




ఢిల్లి : వేసవి వచ్చిందంటే చాలు, భారత్ నుంచి అమెరికా వెళ్లాలనుకునే వారికి విమాన చార్జీలు చుక్కలు చూపిస్తుంటాయి. కానీ, ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. అనూహ్యంగా ఈ వేసవిలో అమెరికాకు విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ముంబై నుంచి బయలుదేరే విమానాల ధరల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత వేసవి సీజన్‌లో ధరలు తగ్గడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

#### తగ్గిన ధరలతో ప్రయాణికులకు ఊరట

ప్రయాణానికి కొన్ని వారాల ముందు టికెట్ బుక్ చేసుకుంటే ధరలు మరింత అందుబాటులో ఉంటున్నాయి. ఉదాహరణకు, మే నెల మధ్యలో ప్రయాణించేందుకు ముంబై నుంచి న్యూయార్క్‌కు వన్-వే టికెట్ ధర శనివారం నాటికి కేవలం రూ. 37,000గా నమోదైంది. ఇక రిటర్న్ టికెట్ ధరలు

### సీఎం చంద్రబాబు

# 75వ జన్మదినోత్సవం

## 75 కేజీల కేక్‌లతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

- రాష్ట్రవ్యాప్తంగా సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలు
- అనేక ప్రాంతాల్లో 75 కేజీల కేక్‌కట్ చేసి సంబరాలు
- ఆలయాల్లో ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు
- అనంతపురం క్లాక్ టవర్ వద్ద 75 అడుగుల చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
- "స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు" పేరుతో రెండు సంపుటాలు




అమరావతి : తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు భిన్న రూపాల్లో చంద్రబాబు పుట్టినరోజును నిర్వహించారు. భారీ కేకులు కోసి సీఎంకు శుభాకాంక్షలు చెప్పారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

#### సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవం - 75 కేజీల కేక్‌లతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

75 కిలోల కేక్ కట్: మంగళగిరిలోని

## భారత్ నుంచి అమెరికాకు...

# ఊహించని రీతిలో తగ్గిన విమాన ఛార్జీలు

మొదటి పేజీ తరువాయి

ఎక్కువ సేపు ఆగే (లాంగ్ లేఓవర్) విమానానికి రూ. 76,000 నుంచి లభిస్తుండగా, ఢిల్లీ లేదా లండన్ మీదుగా తక్కువ విరామ సమయంతో (4 గంటల లోపు) ప్రయాణించే విమాన టికెట్‌ను రూ. 85,000కే పొందవచ్చు. తక్షణ ప్రయాణాలకు సైతం అనుకూలమైన కనెక్షన్లతో రిటర్న్ టికెట్ ధర సుమారు లక్ష రూపాయల వద్ద లభిస్తోంది.

గత ఏడాదితో పోలిస్తే తగ్గుదల

థామస్ కుక్ (ఇండియా) మరియు ఎస్ఓటిసి ట్రావెల్ ప్రెసిడెంట్ ఇండివర్ రస్తోగి ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో ఢిల్లీ, ముంబైల నుంచి కీలకమైన అమెరికా నగరాలకు సగటు విమాన చార్జీలు 5-8% తగ్గాయి. శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్ వంటి నగరాలకు సగటు చార్జీలు గత ఏడాది రూ. 1.20-1.25 లక్షలు ఉండగా, ఈసారి రూ. 1.15 లక్షలకే లభిస్తున్నాయని ఆయన తెలిపారు.

కారణాలు ఏమిటి?

సాధారణంగా వేసవి సెలవుల్లో కుటుంబాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో అమెరికాకు ప్రయాణిస్తుంటారు. దీంతో డిమాండ్ ఎక్కువగా ఉండి చార్జీలు అధికంగా ఉంటాయి. అయితే, ఈసారి ధరలు తగ్గడానికి అమెరికా అనుసరిస్తున్న కొన్ని విధానాలు కారణం కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కరోనా తర్వాత అంతర్జాతీయ సర్వీసులు పునఃప్రారంభమైనా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి కారణాల వల్ల గతంలో చార్జీలు పెరిగాయి. కొన్ని అమెరికన్ విమానయాన సంస్థలు సర్వీసులు తగ్గించడం కూడా ప్రభావం చూపింది.

# జపాన్‌లో రేవంత్‌రెడ్డి పర్యావరణ ప్రవచనం..

మొదటి పేజీ తరువాయి

ఈ మాటలు నిన్నమొన్న ఎవరో ఎక్కడో మాట్లాడినట్టు ఉందే%ా%! అని గుర్తుచేసుకుంటున్నారు.

ఇలాగేనా హైదరాబాద్‌ను కాపాడుకునేది?

ప్రకృతి క్షమిస్తుందా? అని రేవంత్‌రెడ్డి సంధించిన ప్రశ్నపైనా నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. హైదరాబాద్‌కు ఆక్సిజన్ అందించే పచ్చదనాన్ని పారిశ్రామిక అభివృద్ధి పేరిట కాలరాయడం దారుణమని, పాలకులు భవిష్యత్తుకు అందించే వారసత్వ సంపద ఇదేనా? అని పర్యావరణవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ప్రతిపక్షాలనేతలు ప్రశ్నిస్తున్నారు.

ఢిల్లీ ఉదాహరణ జపాన్‌లో గుర్తొచ్చిందా?

ఇటీవల కంచగచ్చిబౌలిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాగించిన అటవీ, పర్యావరణ విధ్వంసం పర్యవసానాలు ఎలా ఉంటాయో వివరించేందుకు ఢిల్లీలోని కాలుష్యం తీవ్రతను పర్యావరణవేత్తలు ఉదహరించారు. దేశరాజధానిలోనే ప్రశాంతమైన గాలి పీల్చుకునే అవకాశం లేకుండాపోయిందని, పర్యావరణ విధ్వంసమే ఇందుకు కారణమని చెప్పారు. పార్లమెంట్, స్కూళ్లు, గవర్నమెంట్ ఆఫీసులు కూడా మూసివేసే పరిస్థితి వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని కూడా ఢిల్లీలా కాలుష్యకాసారంగా మారుస్తుందా? అడవిని నరికివేయడం ఏంటని సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. జనం ఏవైతే ప్రశ్నలు సంధించారో.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి అవే ప్రశ్నలను జనాలకు వేశారని.. మరి సమాధానం ఎవరు చెప్పాలని నెటిజన్లు నిలదీస్తున్నారు. ప్రజలు, పర్యావరణవేత్తలు, ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేదు? పర్యావరణ విధ్వంసం, వన్యప్రాణి విషాదంపై ప్రశ్నించిన వాళ్లపై కేసులు పెడుతున్నారు. హంతకులే సంతాపం తెలిపినట్టు.. కొట్టినవాడే ఏడ్చినట్టు%ా% ప్రజలు అడిగిన ప్రశ్నలనే జనాలను రేవంత్ అడిగితే ఏమనుకోవాలి? అని సోషల్ మీడియాలో జనాలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. నూరు ఎలుకలు తిన్నపిల్లి తీర్థయాత్రలకు పోయినట్టు రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని మండిపడుతున్నారు. ప్రవచనాలు ఆపి%ా% పర్యావరణాన్ని కాపాడే పని చూడాలని హితవు పలుకుతున్నారు.

విధ్వంసం మీరే చేసి.. విలువలు మీరే చెప్తారా?

ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంచగచ్చిబౌలిలోని 129 ఎకరాల అడవిని మూడు రోజుల్లో నేలమట్టం చేసిన విషయాన్ని నెటిజన్లు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. అడవి కాస్తా మైదానంగా మారిన దృశ్యాలు పర్యావరణ ప్రేమికులను, నగరవాసులను నిర్ఘాంతపోయేలా చేశాయని%ా% సగటు ప్రజలను కలచివేశాయని పేర్కొంటున్నారు. కాంక్రీట్ జంగల్‌గా మారిపోతున్న నగరాల్లో ఓ చెట్టు నీడ కనిపించడమే పెద్ద ఊరట అని, అటువంటిది.. అంతటి అడవిని ఎంతలా కాపాడుకోవాలి కదా అని చెప్తున్నారు. పర్యావరణంపై ప్రేమ ఉంటే అడవిని ఎందుకు నరికివేశారని నిలదీస్తున్నారు.

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి మీద నోరుపారేసుకుని మన నోరును కరాబ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎవరికి తెలంగాణ మీద ప్రేమ ఉంటది.. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు లాభమైతది అని చర్చ పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. బీజేపీ దేశంలో మతం పిచ్చి లేపడం తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే.. మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుంది. నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు. మనం కేంద్రానికి ఇచ్చేది రూపాయి అయితే వాపస్ 45 పైసలు వస్తుంది. ఈ దేశానికి సాదుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఒకటి. మత పిచ్చి అనేది మంచిది కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు. హిందువులు ప్రమాదంలో ఉన్నారట. 2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నరాట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు. రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు. మంచి పనులు చేసి ఓట్లు అడగాలి. హిందు, ముస్లిం, పాకిస్తాన్, జై శ్రీరాం, మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా..? అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవం

మొదటి పేజీ తరువాయి

ఘనంగా నిర్వహించారు. 75 కిలోల కేక్ కట్ చేశారు. రాజకీయాల్లోకి రావాలనుకునేవారికి మార్గదర్శి, దార్శనికుడు చంద్రబాబు అని టీడీపీ నేతలు కొనియాడారు. చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామన్నారు. "స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు" పేరుతో రెండు సంపుటాలు ఉన్న పుస్తకాన్ని ఉప సభాపతి రఘురామ, కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆవిష్కరించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. 75 అడుగుల చిత్రపటానికి పాలాభిషేకం: తిరుపతి అలిపిరి శ్రీవారి పాదాల వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టి వేంకటేశ్వరస్వామి, సప్తగిరి గో ప్రదక్షిణశాలలోని కృష్ణుని ఆలయాల్లో పూజలు నిర్వహించి గోవులకు దాణా పెట్టారు. తిరుమల శ్రీవారి ఆలయ అఖిలాండం వద్ద సీఎం అభిమానులు 750 కొబ్బరి కాయలు కొట్టి ఏడున్నర కేజీల కర్పూర హారతులు సమర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి ఆర్?డీటీ సంస్థకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. అనంతపురం క్లాక్ టవర్ వద్ద 75 అడుగుల చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయుర్ దేవత హోమం: నంద్యాల జిల్లా బనగానపల్లి ఆసుపత్రిలో మంత్రి జనార్దన్‌రెడ్డి కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కర్నూలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు రక్తదానం చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయుర్ దేవత హోమం నిర్వహించారు. వేద పండితులు చంద్రబాబుకు ఆశీస్సులు అందించారు. ఒంగోలు తెలుగుదేశం కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లు కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరిలోని కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

### 'అనితర సాధ్యుడు - నా మిత్రుడు చంద్రబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు'

ఆకట్టుకున్న ఫోటో గ్యాలరీ: గుంటూరులో జరిగిన సీఎం పుట్టినరోజు వేడుకల్లో జిల్లాకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నేతలు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక రోజు అన్నదాన నిమిత్తం 44 లక్షల రూపాయలను భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ విరాళంగా అందజేశారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చంద్రబాబు ఫొటో గ్యాలరీ అందరినీ ఆకట్టుకుంది. బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో చంద్రబాబు భారీ కటౌట్ ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పేద మహిళలకు చీరలు దివ్యాంగులకు బియ్యం, నిత్యావసరాలు, పండ్లు మంత్రి అందజేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు 75 కిలోల కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. హోం మంత్రి అనిత ప్రత్యేక పూజలు: రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కేక్ కట్ చేసి, చంద్రబాబు




చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హోం మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేశారు. సాలూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ శ్రీకాకుళంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చంద్రబాబు కుటుంబసభ్యుల గోత్ర నామాలతో సూర్య నమస్కారాలు చేయించారు. వారం రోజుల పాటు వేడుకలు: చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను విదేశాల్లోని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. జర్మనీలోని హాంబర్గ్ నగరంలో ఉంటున్న తెలుగువారు ఎన్?ఆర్?ఐ టీడీపీ జర్మనీ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ నగరాల్లో వేడుకలను నిర్వహించనున్నట్లు ఎన్?ఆర్?ఐ టీడీపీ ప్రతినిధులు తెలిపారు. సింగపూర్‌లో సైతం చంద్రబాబు పుట్టినరోజును ఆయన అభిమానులు జరుపుకున్నారు. దేశ రాజధాని దిల్లీలో టీడీపీ నేతలు చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

# ఐఎండీ వార్నింగ్.. ఆ జిల్లాల్లో భారీ వర్షం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 20: తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతారణ పరిస్థితులు ఉన్నాయి. పగలు భగ భగ మండే ఎండలు చుక్కలు చూపిస్తుంటే.. సాయంత్రం అయ్యే సరికి కుండపోత వర్షం కురుస్తోంది. తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. ద్రోణి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలకు భారీ సూచన జారీ చేశారు. పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వాతావరణ శాఖ అధికారుల వెల్లడించిన వివరాల ప్రకారం.. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. మరికొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడి భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. ఇక 30 నుంచి 40 కిలోమీటర్ల వేగతంలో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

ఈ జిల్లాల్లో భారీ వర్షం..

వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం.. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం కురవనుంది. రానున్న మూడు రోజుల పాటు ఈ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోనూ భారీ వర్షం కురిసే అవకాశం



ఉందని చెప్పారు.

### పలు ప్రాంతాల్లో భారీ వర్షం..

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచికొట్టగా.. సాయంత్రం అయ్యే సరికి రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సాయంత్రం సమయంలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షం కురిసింది. భారీ ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో చెట్లు నేల కూలాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది

మొదటి పేజీ తరువాయి

మనసు ఉప్పొంగిందని పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని తన పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు సంకల్పం ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పునరుద్ఘాటించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఈ మేరకు పోస్టు చేశారు. "నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం%ా% అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

మొదటి పేజీ తరువాయి

పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని,

ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

ధరణి నాలుగు గోడల మధ్య తయారు చేసిన చట్టం

చెప్పినట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం

సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం

అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గద్వాల, ధరూర్ : పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు




స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 ? పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాలొన్నారు.

**- అలిగిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**

**- స్టేజీ కింద ప్రజలతో కలిసి కూర్చున్న సరిత**

మంత్రి పర్యటన ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎమ్మెల్యే వర్గం 30 వాహనాలతో కాన్వాయ్ రాగా.. సరిత వర్గం కూడా దాదాపు అన్ని వాహనాలతో వచ్చారు. సమావేశం ప్రాంగణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగానే సభావేదికపైకి పిలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంపీలను పిలిచారు. మంత్రి వెంట వచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరితలను పిలవకపోవడంతో కార్యకర్తలు, నాయకులు నిరసనతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ గందరగోళం మధ్యనే సభ ప్రారంభమైంది. ఆ వెంటనే సంపత్‌కుమార్ అక్కడి నుంచి వెళ్లి మంత్రి వాహనంలో కూర్చున్నారు. సరిత వేదిక కింద కుర్చీలో కూర్చున్నారు. సరిత వర్గం వారు ఎంపీతో వాగ్వాదం చేయడంతో ఎంపీ మల్లురవి కూడా కిందనే సరిత వద్ద కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా ఇరువర్గాల నాయకులు అనుకూల, వ్యతిరేక నినాదాలు చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడే సమయంలో మాత్రం అందరు శ్రద్ధగా విన్నారు. వాహనంలో వెళ్లేటప్పుడు మంత్రి రెండు నిమిషాలు సరిత, తిరుపతయ్యలతో మాట్లాడి వెళ్లిపోయారు.

# మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల - నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు: జూన్ 6 నుంచి జులై 6 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్?సైట్?లో అందుబాటులో ఉంటుంది. పరీక్షల సిలబస్ తదితర వివరాలను నేడు వెల్లడించనున్నారు. పూర్తి వివరాలు ఈ వెబ్?సైట్?లలో లభ్యం కానున్నాయి. పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ': ఆన్?లైన్? ద్వారా ఫీజుల చెల్లింపు, దరఖాస్తులు స్వీకరించనున్నారు. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదలవుతుంది. తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల కానుంది. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటిస్తారు. మెగా డీఎస్సీలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. ఆ పోస్టులకు పేపర్-1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష: ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉండగా, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్-1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్-2 మార్కులు లెక్కిస్తారు. ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వెయిటేజీ 20 శాతం ఉంటుంది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 19,192 ఖాళీల్లో ఎస్జీటీలు 5,985 ఉన్నాయి. ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా కర్నూలు జిల్లాలో 1,817, అత్యల్పంగా ప్రకాశం జిల్లాలో 106 ఉన్నాయి. వీటిలో సబ్జెక్టు టీచర్ పోస్టుల్లో సాంఘికశాస్త్రానికి 1,329, ఆంగ్ల భాషకు 1,032 పోస్టులున్నాయి. స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులు 1,664 భర్తీ చేయనున్నారు. ఈటీవీ భారత్ తరపున ఆల్ ది? బెస్ట్: మెగా డీఎస్సీ షెడ్యూల్ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ ద్వారా విడుదల చేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ కల సాకారం కానుంది. మేనిఫెస్టోలోని కీలక హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగాడీఎస్సీ నోటిఫికేషన్ నేడు ఉదయం 10 గంటలకు విడుదల కానుంది. అంకిత భావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం ద్వారా పాఠశాలలు, కమ్యూనిటీల సాధికారతలో ఇది ఒక చారిత్రాత్మక ముందడుగును సూచిస్తుంది. ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ప్రతి ఔత్సాహికుడికి మీ క్షణం వచ్చేసింది. అందరికీ ఈటీవీ భారత్ తరపున ఆల్ ది? బెస్ట్.

## తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి జన్మదిన వేడుకలు




శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర బీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మియాపూర్‌లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాల్వ తో యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు సత్కరించారు, ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సునీతారెడ్డి, కెవి రావు, రాంచందర్, విజయ్ ముధిరాజ్, అశోక్ గౌడ్, భరత్, వెంకటేశ్వరరావు, కృష్ణ, జి.కృష్ణ, సాంబశివరావు, శ్రీనివాసులు, సత్యమూర్తి, సతీష్, శ్రీరామ్, వంశీ, సుబ్బా రాయుడు, సుబ్బారెడ్డి, వీరభద్రరావు, సత్యారెడ్డి, మన్నేపల్లి రాంబాబు, రవిలకుమార్ తండా సభ్యులు కి. శరత్, వంశీ, వినోద్, ప్రణో ఛాయెన్, ప్రణో చౌదరి, శరత్, వంశీ, వినోద్, వినోద్ సి. శివ, ధర్మ, భార్గవ్, అభిజిత్, రాజేష్, బాలు, వంశీ, భార్గవ్, రాజేష్, బాలు, మధు, మరియు నాని తదితరులు ఉన్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్బీఆర్ కాంప్లెక్స్ లో చలివేంద్రం ఏర్పాటు

శేరిలింగంపల్లి: మియపూర్ డివిజన్ పరిధిలోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ నందు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ మరియు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ . సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముందుంటారని కొనియాడారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ బండి రమేష్ ని మరియు జగదీశ్వర్ గౌడ్ ని శాలువాతో సన్మానించారు. సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక హితకార్యాలు నిర్వహించారు, చలివేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్, జియోమెట్రీ బాక్స్ పంపిణీ,వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలకు ఆహార మరియు ఫలాల పంపిణీ,వికలాంగులకు స్పెషల్ ఆర్టికల్స్, ఉచిత మెడికల్ క్యాంపులు, జిహెచ్ఎంసి కార్మికులకు అన్నదాన కార్యక్రమాలు,ఉచిత కంటి పరీక్షలు, మందుల పంపిణీ,మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానాలు,యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ మరియు పోటీల నిర్వహణ,పేద విద్యార్థుల ఫీజు సహాయం,గ్రేస్ అర్ఫనేజ్ వారికి అన్నదానం ,ఉచిత మందుల పంపిణీ,పండ్లు పంపిణీ వంటి చాలా కార్యక్రమాలు నిర్వహించాం అని గుర్తుచేశారు..ఇలాగే ముమ్ముందు





మరిన్ని కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు . సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు సైతం చాలా చురుకుగా పాల్గొంటున్నారని యలమంచి ఉదయ్ కిరణ్ ని అభినందించారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.చలివేంద్రం కి సహకరించిన రబీఆర్ యాజమాన్యం భాస్కర్ గౌడ్,శేఖర్ మరియు రెసిడెంట్స్ అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, వీరేంద్ర గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, సునీతారెడ్డి, రోజా, భాస్కర్ గౌడ్, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్, మన్నెపల్లి సాంబశివరావు, శేఖర్, కేవీ రావు, రాంచందర్, విజయ్ ముధిరాజ్, అశోక్ గౌడ్, భరత్, వెంకటేశ్వరరావు, కృష్ణ, జి. కృష్ణ, సాంబశివరావు, శ్రీనివాసులు, సత్యమూర్తి, సతీష్, శ్రీరామ్, వంశీ, సుబ్బా రాయుడు, సుబ్బా రెడ్డి, వీరబద్రరావు, సత్య రెడ్డి, మన్నెపల్లి సమాశివరావు, రవి కుమార్, రాంబాబు, శ్రీకాంత్, యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు శరత్, వంశీ, వినోద్, ప్రణో చాయెన్, ప్రణో చౌదరి, శరత్, వంశీ, వినోద్, వినోద్ సి. శివ, ధర్మ, భార్గవ్, అభిజిత్, రాజేష్, బాలు, వంశీ, భార్గవ్, రాజేష్, బాలు, మధు, నాని తదితరులు పాల్గొన్నారు,యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు, కార్యకర్తలు ,ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ కాంపిటీషన్ లో విజయ దుందుభి మోగించిన శ్రీ చైతన్య నల్లగండ్ల విద్యార్థులు



శేరిలింగంపల్లి : శ్రీ చైతన్య నల్లగండ్ల విద్యార్థులు మరోసారి తమ సత్తాను నిరూపించారు. చదువులోనే కాదు అన్ని రంగాల్లోనూ ముందుంటామని మరోసారి చాటి చెప్పారనీ స్కూల్ ప్రిన్సిపాల్ యూ. వాణి తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం స్వర్గీయ బి. యస్. రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ కాంపిటీషన్ నిర్వహించింది. ఈ కాంపిటీషన్ లో నల్లగండ్ల విద్యార్థులు బ్యాట్మెంటన్ లో ప్రథమ స్థానాన్ని షార్ట్ పుట్ లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని ఘన విజయం సాధించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, క్రికెట్ స్పోర్ట్స్ పర్సన్ గొంగడి త్రిష, శ్రీ చైతన్య పాఠశాలల డైరెక్టర్ సీమ, ఏజీఎం. శివరామకృష్ణ, ఆర్ ఐ. అనిత, జోనల్ స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, జోనల్ స్పోర్ట్స్ ఇంచార్జ్ మధు, స్పోర్ట్స్ టీచర్స్ సుబుద్ధి, సంతోష్ లు పాల్గొన్నారు. మెరుగైన ఆటతీరును ప్రదర్శించిన విద్యార్థులు పలువురి చూపరుల ప్రశంసలు అందుకున్నారు. విజేతలను ఏజీఎం శివరామకృష్ణ, ఆర్. ఐ. అనిత చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్, ఛాంపియన్ ట్రోఫీని అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ యు వాణి తమ విద్యార్థులు ఇంతటి ఘనవిజయం సాధించినందుకు గర్వంగా ఉందని ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. శ్రీ చైతన్య యాజమాన్యం విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్







ప్రతినిధి, అనంతపురం: అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దన్న ఇస్కాన్ గోశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సందర్శించారు. ఆదివారం ఇస్కాన్ గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గోవులకు పచ్చ గడ్డి, అరటిపండ్లు, బెల్లంను స్వయంగా తినిపించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎన్ని ఆవులు ఉన్నాయి, గోశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు, ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉంది, గోవులన్నీ బలంగా ఉన్నాయా, రోజు ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం వాటికి ఇవ్వడానికి గడ్డికి ఇబ్బంది లేదా, తదితర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇస్కాన్ గోశాలలో 440 ఆవులు ఉన్నాయని, 2.70 ఎకరాలలో గోశాల ఉందని, గడ్డికి ఇబ్బంది లేదని, ఇతర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవుల సంరక్షణ బాగా చేయాలన్నారు. అనంతరం గోశాలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గోశాలకు అవసరమైన అదనపు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని ఇస్కాన్ గోశాల ఇంచార్జి కోరారు. నగరంలో పశువులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అక్కడ తీసుకెళ్లి సంరక్షిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, తహసీల్దార్ లు పుణ్యవతి, మోహన్ రావు, పశుసంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్, ఇస్కాన్ గోశాల ఇంచార్జి దామోదర్ గౌరంగ దాస్, తదితరులు పాల్గొన్నారు

## సెంట్రింగ్ బాక్స్ లు తొలగిస్తుండగా గోడ,సజ్జా కూలి ఒకరు మృతి...



బచ్చన్నపేట: సెంట్రింగ్ బాక్స్ లు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు గోడ సజ్జా కూలి ఒకరు మృతి సంఘటన బచ్చన్నపేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్ తెలిపిన వివరాల ప్రకారం ఆచ్చి వెంకటేశ్వర్లు వయస్సు 61 కులం: వడ్డెర, వృత్తి: మేస్త్రి గ్రామం మల్లయ్య పాలెం బల్లెకురువ మండలం బాపట్ల జిల్లా అను వ్యక్తి గత కొద్దిరోజుల క్రితం చేర్యాల లో గుంజి సుబ్బారావు అను అతని వద్ద ఉంటూ చుట్టుపక్కల మేస్త్రి గా పని చేసేవాడు. 20-04-2025 రోజున 12:30 గంటలకు నాగిరెడ్డిపల్లి లోని కొత్తగా నిర్మిస్తున్న ఇంటివద్ద తొమ్మిది రోజుల క్రితం పోసిన గోడ సజ్జా సెంట్రింగ్ బాక్స్ లు తొలగించగ ప్రమాదవశాత్తు అట్టి సజ్జా ఒక్కసారిగా సదరు వెంకటేశ్వర్లు ఎడమ బుజం పై పడి అక్కడికక్కడే మరణించినాడు. మృతుడి బంధువు తన్నీరు రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బచ్చన్నపేట ఎస్ ఐ హమీద్ తెలిపినారు. మృతుడికి గతంలో భార్య చనిపోయినది. ఒక కూతురు ఉన్నది.

## ప్రపంచం గర్వించదగిన నాయకుడు చంద్రబాబు నాయుడు.. ఆయన సారథ్యంలో పనిచేయడం మన అదృష్టం..

### ఎమ్మెల్యే అమిలినేని ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ప్రతినిధి కళ్యాణదుర్గం ప్రపంచంలో శక్తివంతమైన, అత్యంత ఉన్నతమైన ఆలోచనలతో అభివృద్ధికి బాటలు వేసి అట్టడుగున ఉన్న ప్రజలకు అభివృద్ధి పలాలు అందించి దేశంలోనే రాష్ట్రం ఉన్నత స్థానానికి తీసుకెళ్లగలిగిన నాయకుడు, విజనరి లీడర్, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాంటి వ్యక్తి సారథ్యంలో మనం అందరం పనిచేస్తుండటం మన అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో మన రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, దార్శనీకుడు, నిరంతర శ్రామికుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకుల సమక్షంలో 75 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీల అమలు ఎలా చేయాలి వాటికి నిధులు ఎలా తీసుకురావాలి అని ఆలోచించి నేడు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మన రాష్ట్రం అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తున్నారు.. ఇక ఆనాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పదవి నుంచి దించడానికి ప్రధాన కారణం కేవలం లక్ష్మిపార్వతి చేస్తున్న అన్యాయాలతో విసిగిపోయిన అప్పటి నాయకులు చంద్రబాబు నాయుడు మాట్లాడి ఎన్టీఆర్ దించి ఆయన ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి ఎన్ని ఇబ్బందులు, ఎన్ని అవమానాలు జరిగినా కూడా ఎక్కడా బేధారకుండా పార్టీని కాపాడుకుంటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలను కాపాడుతూ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.. ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధికి అనేక రకాల నిధులు వచ్చాయని త్వరలోనే మన రాజధాని అమరావతిలో తిరిగి పనులు ప్రారంభించేందుకు మన ప్రధానమంత్రి వస్తున్నారని తెలిపారు.. మన బీటీపీ కూడా నీళ్లు రావాలంటే మన జిల్లాకు అదనంగా నీళ్లు రావాల్సి ఉందని, ఇప్పటికే శ్రీశైలం దగ్గర మాల్యాల నుంచి హంద్రీనీవా కాలువ వెడల్పు చేయడం జరుగుతోందని అది పూర్తయితే మనకు నీళ్లు అదనంగా వస్తాయని అప్పుడు మన బీటీపీకి కూడా నీళ్లు ఎక్కువగా తీసుకునే వీలుంటుందన్నారు.. రైతులకు పరిహారం అందించి కాలువ పనులు పూర్తి చేస్తాం.. నన్ను నమ్మి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఎక్కడా చెడ్డపేరు తీసుకురాకుండా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పండుతానన్నారు.. జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారంలోకి రాడని, తప్పకుండా రాష్ట్రం వదిలిపోవాల్సిందేనని, అందుకు మనం మన ముఖ్యమంత్రి అండగా నిలిచి మరింత ఆయనకు ఉత్సాహం ఇద్దామని తెలిపారు.. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా, ప్రభుత్వ ఉద్యోగులకు 35 వేల కోట్లు ఇవ్వడం, రానున్న రోజుల్లో మరో 20 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని, వారి ఖాతాల్లో ఉన్న పీఎఫ్ సొమ్ములను మోసకారి జగన్ కాజేశారు.. సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికి రెండు అమలు చేశారు, ఈ ఆర్థిక సంవత్సరానికి మరి కొన్ని అమలు చేయనున్నారు.. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఇంటింటికి మంచినీటి కుళాయి పథకం కూడా అమలు కానుంది.. మొన్నటి రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎమ్ ఎఫ్ ఫండ్ ను కూడా మన ప్రాంతానికి ఇవ్వమని కోరాం అందుకు సానుకూలంగా స్పందించారు. పీఎమ్ గీవై కింద 29 రోడ్లు మంజూరయ్యాయి.. ఇంచార్జ్ మంత్రి భరత్ బీటీపీ గురించి వినతిపత్రం ఇస్తే మన జిల్లా ఎమ్మెల్యే లు కూడా బీటీపీ ముందు చేయండి అని చెప్పడం ఈ ప్రాంత అవసరం అందరికి తెలుసు.. మన ప్రాంతానికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకువచ్చి ఈ ప్రాంతంలో పంచాయతి రహదారులు నిర్మించుకుందామని, ఇక ఎవ్వరు కూడా తాగి వాహనాలు నడపరాదనీ, ఎక్కడైనా ప్రమాదాలు జరిగిన వెంటనే పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు.. మన నిరుద్యోగుల కల నేటితో నీరివేరిందని ఎన్నికల నాటి హామీ ఇప్పటికే నోటిఫికెషన్ జారీ చేశారని వచ్చే అకాడమీక్ నాటికి కొత్తగా ఉపాధ్యాయులు వారి పోస్టుల్లో ఉంటారని తెలిపారు.. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## కొమర గౌని శంకర్ గౌడ్ దశదినకర్మ శ్రద్ధాంజలి...

### కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి ప్రముఖ బిసి నాయకులు ఆరాధ్యులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిశేషులు స్వర్గీయ కొమరగౌని శంకర్ గౌడ్ దశ దిన శ్రాద్ధం జలి కార్యక్రమం శేరిలింగంపల్లి ఆయన సొంత నివాస గృహం.. భవన ప్రాంగణం ఖాజాగూడలో చాలా ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీలకతీతంగా కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ కమ్యూనిస్టు బి ఎస్ పి మిగతా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై పూలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. శంకర్ అన్న సహచరుడైన రాములు నాయక్ మరియు కపిల్, ఉద్యమకారులు ఎంతోమంది హాజరై శ్రద్ధాంజలి ఘటించడం విశేషం. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అభిమాన గణం మిత్రులు పాల్గొని శంకరన్న చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి జ్ఞాపకం చేసుకున్నారు. శంకరన్న ప్రథమ ద్వితీయ పుత్రులైన శ్రీ వెంకటేష్ గౌడ్ సురేష్ గౌడ్ తృతీయ పుత్రులు గణేష్ మరియు నాల్గవ పుత్ర రత్నం శ్రీనివాస్ గౌడ్ ని కలిసి మర్యాదపూర్వకంగా ఓదార్పుగా పలకరించి 100 సంవత్సరాలు బ్రతకాల్సిన అన్నను భగవంతుడు తొందరగా తీసుకొని పోయాడని జ్ఞాపకం చేసుకున్నారు. నలుగురు పుత్రులు చిన్న పెద్ద పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ మర్యాదగా పలకరిస్తూ వారి



తండ్రితో పనిచేసిన ప్రతి ఒక్కరికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఇతర జిల్లాల నుండి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు మరియు అన్ని పార్టీల కార్పొరేటర్లు ఎమ్మెల్యే లు ప్రతి ఒక్కరు ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ బేరి రామచంద్ర యాదవ్ విలేకరుల తో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉద్దేశించి శంకరన్న గొప్ప అమర వీరుడని కుస్తీ పోటీల్లో రాష్ట్రంలో ప్రథముడిగా నిలిచిన సందర్భంగా రాష్ట్ర కేసరి పైల్వాన్ అని అని ప్రజల్లో చిరస్థాయిగా నిలిచాడని ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకోవడం మన కనీస ధర్మమని అని ఎమ్మెల్యే పోటీ చేయడమే కాకుండా పేదలకు ఎంతో మందికి సహాయం కూడా చేయడం జరిగిందని ఆయన ద్వారా ఎంతోమంది లబ్ధి పొందడం జరిగిందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్కే సాయన్న ముదిరాజ్ జ్ఞాపకం చేసుకుంటూ పేద స్త్రీలకు 30 సంవత్సరాల క్రితమే ముఖ్యంగా తండ్రిచనిపోయిన పిల్లలకు సీనియర్ సిటిజన్స్ స్త్రీలకు పెన్షన్ రూపంలో డబ్బులు ప్రతినెలా సహాయం చేయడం జరిగింది కొమరగౌని ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు అనాధలకు సహాయం చేయడం గొప్ప విషయం. మంచివారికి గుండెల్లో పెట్టుకొని చెడు చేసే వారిని ఆయన దగ్గరికి కూడారానిచ్చే వారు కాదు. ఆయన తత్వంఆయనే ఆయన ఇష్టపూర్వకంగానే బ్రతికారు. శంకరన్న అందరి గుండెల్లో ఉండిపోతారని సాయన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ముఖ్య నాయకులు అభిమానులు శంకరన్న మిత్రులు బంధువులు మహిళా మణులు యువత అందరూ పాల్గొనడం శంకరన్న బ్రతికే ఉన్నాడా అని ఆ రకమైన జ్ఞాపకం.. భ్రమ.. బ్రతికి ఉన్నట్టే భ్రమ..ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం కొనసాగింది. బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య నాయకులు పెద్ద శ్రీశైలం యాదవ్, మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ , రాములు నాయక్ శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం సుధాకర్ నవీన్ ఈశ్వర్ గౌడ్ ఆర్కే సాయన్న అందెల కుమార్ యాదవ్, మల్కయ్య, రాంబాబు నాయక్, శ్రీను నాయక్, కుటుంబ సభ్యులు మరియు అభిమానులు మిత్రులు బంధువులు పెద్దలు మహిళలు యువత అంత పాల్గొని అన్న శంకరన్నకు దశదిన శ్రద్ధాంజలి ఘటించారు.

## రాష్ట్రంలో తొలిసారి రంగంలోకి మహిళా కమాండోల బృందం..



నిర్మల్ మామడ అడవిలో చిక్కుకున్న మహిళలను కాపాడేందుకు టీం శివంగి వెళ్లింది. ఆడవాళ్లు కూడా తక్కువ కాదని నలుగురు మహిళలు కారడవిలోకి వెళ్లారు, అయితే రాష్ట్రంలో మొదటిసారిగా ఎస్పీ జానకి షర్మిల అధ్యర్యంలో టీం శివంగి అనే మహిళా కమాండోల బృందాన్ని ప్రారంభించారు. తునికాకు సేకరణకు వెళ్లిన నలుగురు మహిళలు నిర్మల్ దగ్గర ఉన్న మామడ అడవిలో చిక్కుకున్నారు. చీకటిలో దారి తప్పిపోయి ఇంకా దట్టమైన అడవిలోకి వెళ్లిపోయారు. దీంతో వీరిని కాపాడేందుకు మహిళా పోలీసు బృందం వెళ్లింది. మహిళా కానిస్టేబుళ్లను ఎంపిక చేసి ఆ నలుగురు మహిళలు ఏమాత్రం బెదరకుండా కారడవిలోకి వెళ్లారు. అయితే దీనికి ముఖ్య కారణం.. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిలనే. ఎందులోనూ ఆడవాళ్లు తక్కువ కాదని ఆమె నిరూపించడానికి మొదటిసారిగా టీం శివంగి అనే మహిళా కమాండోల బృందాన్ని ప్రారంభించారు. ఇందులోని సభ్యులను పురుష కమాండోల విధంగానే తీర్చారు. దీనికోసం మహిళా కానిస్టేబుళ్లను ఎంపిక చేసి వారికి 45 రోజుల పాటు కఠిన శిక్షణ అందించారు. వీరికి వ్యాయామాలు చేయించడం, పోరాట నైపుణ్యాల్లో మెలకువలు కూడా నేర్పించారు. అలాగే పేలుడు పదార్థాల వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. అడవుల్లో మ్యాప్ రీడింగ్, ఆకస్మిక వ్యూహాలు అవలంభించడం, శత్రువుల కదలికలను గుర్తించడం, ఎదురు దాడులకు దిగడం వంటి అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. అయితే ఈ బృందాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క కలెక్టరేట్‌లో ప్రారంభించారు.

## పసిడి ధర మళ్లీ పెరిగింది..!
# హైదరాబాద్‌లో తులం ఎంతంటే..?



బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. రికార్డు స్థాయికి ధరలు చేరగా.. ఇటీవల వరుసగా నాలుగు రోజులు తగ్గుతూ వచ్చి ఊరటనిచ్చాయి. తాజాగా బుధవారం మార్కెట్‌లో ధర మళ్లీ పెరిగింది. రూ.235 పెరిగి తులం ధర రూ.రూ.90,685కి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం ప్యూరిటీ బంగారం 10 గ్రాములకు రూ.235 పెరిగి రూ.90,235కి చేరింది. ఇటీవలి నష్టాల తర్వాత రిటైలర్లు తాజాగా కొనుగోలు చేయడంతో పసిడి ధరలు పెరిగినట్లుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. గ్లోబల్ మార్కెట్‌లో బలమైన ట్రెండ్ కారణంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని పేర్కొన్నారు. ఇక వెండి ధర రూ.1,500 పెరిగి కిలోకు రూ.1,01,500కి చేరింది. మరో వైపు ప్రపంచ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ 0.16 శాతం పెరిగి ఔన్సుకు 3,024.96 డాలర్లకు చేరింది. పెట్టుబడిదారుల డిమాండ్, సురక్షితమైన పెట్టుబడి గోల్డ్‌కి డిమాండ్, ఈటీఎఫ్‌ల నుంచి బలమైన ఇన్‌ఫ్లో కారణంగా బుధవారం బంగారం స్వల్పంగా పెరిగింది. ఇక ఏప్రిల్ 2న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై కొత్త వాణిజ్య విధానాన్ని ప్రకటించనున్నారు. యూఎస్ సుంకాల నిర్ణయంపై అనిశ్చితి కారణంగా బంగారానికి మద్దతు లభిస్తుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ (కమోడిటీస్) విశ్లేషకులు సౌమిల్ గాంధీ తెలిపారు. సెక్యూరిటీస్, కమోడిటీ అండ్ కరెన్సీ, రీసెర్చ్ అనలిస్ట్-వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ ఈ వారం చివరలో విడుదలకానున్న యూఎస్ జీడీపీ, కోర్ పర్సనల్ కన్స్యూమ్ ఎక్స్‌పెన్షన్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా కీలకమైన స్థూల ఆర్థిక డేటా కోసం మార్కెట్‌కు చెందిన వారంతా ఎదురు చూస్తున్నారన్నారు. రష్యా-ఉక్రెయిన్ పరిణామాలు సైతం విస్తృత ధోరణిని ప్రభావితం చేస్తాయని.. డిమాండ్‌ను పెంచుతుందని త్రివేది పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల గోల్డ్ రూ.81,950 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.89,400గా ఉన్నది. ఇక కిలో వెండి ధర రూ.1,11,000గా చేరింది.

## భారత్‌ను వీడేందుకే సంపన్నుల ఆసక్తి..!
# సర్వేలో షాకింగ్ విషయాలు..!



దేశానికి సంపన్నులు పలువురు భారత్‌ను వీడి ఇతర దేశాల్లో నివసించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కనీసం 22శాతం మంది సూపర్ రిచ్ ఇండియన్స్ మెరుగైన జీవన ప్రమాణాలు, సులభమైన వ్యాపార వాతావరణం తదితర కారణాలతో దేశాన్ని వీళ్లాలని కోరుకుంటున్నట్లుగా ఓ సర్వే షాకింగ్ విషయాలు వెల్లడించింది. ఈ సర్వే 150 మంది అల్ట్రా రిచ్ వ్యక్తులు (%ఖఎచీ×%)పై నిర్వహించారు. సర్వే ప్రకారం.. ఆయా సంపన్నులంతా గోల్డెన్ వీసా స్కీమ్‌ని దృష్టిలో పెట్టుకొని.. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%) లాంటి దేశాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. దేశానికి చెందిన ప్రముఖ అసెట్ మేనేజర్ కంపెనీ కొటక్.. ప్రైవేట్ కన్సల్టింగ్ కంపెనీ ఈవైతో కలిసి సర్వే నిర్వహించింది. వాస్తవానికి విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం.. ప్రతి సంవత్సరం 25లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలస వెళ్తున్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రా రిచ్ వ్యక్తుల్లో ఒకరు ప్రస్తుతం వలస వెళ్లే పనిలో కొందరు ఉండగా.. మరికొందరు వలస వెళ్లేందుకు యోచిస్తున్నారని సర్వే ఫలితాలు తెలిపాయి. ఇందులో చాలామంది తమ భారతీయ పౌరసత్వాన్ని నిలుపుకుంటూనే.. తమకు నచ్చిన దేశంలో శాశ్వతంగా నివసించాలని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనశైలిని కోరుకుంటున్నట్లుగా సర్వే పేర్కొంది. మూడింట రెండువంతుల కంటే ఎక్కువ మంది వ్యాపార కార్యకలాపాలు సులభతరం చేసేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వారంతా వలస వెళ్లే నిర్ణయాన్ని 'భవిష్యత్ పెట్టుబడి'గా అభవర్ణించడంతో పాటు తమ పిల్లలకు మంచి ఉన్నత విద్యను అందించాలనే కోరిక కూడా వలసకు ప్రేరేపిస్తుందని సర్వే నివేదిక తెలిపింది. ఈ సందర్భంగా కొటక్ మహీంద్రా బ్యాంక్ ఛైర్మన్ గౌతమి గవాంకర్ మాట్లాడుతూ వలస వెళ్లే నిర్ణయాన్ని దేశం నుంచి బయటకు వెళ్లే మూలధనంగా చూడొద్దన్నారు. అలాంటి కార్యకలాపాలపై పరిమితులు విధించడం వల్ల ఓ వ్యక్తి తన నివాస స్థలాన్ని మార్చినప్పటికీ.. డబ్బు బయటకు వెళ్లదన్నారు. ప్రస్తుతం భారతీయ పౌరుడుద ఏశం నుంచి సంవత్సరానికి 2.50లక్షల డాలర్లు మాత్రమే తీసుకువెళ్లగలడని.. ప్రవాస భారతీయుడు మాత్రం మిలియన్ డాలర్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. ఇది పెద్ద ఎత్తున మూలధనం తరలింపు లేదని నిర్ధారిస్తుందన్నారు. వ్యవస్థాపకులు, వారి వారసుల కంటే నిపుణులు దేశం విడిచి వెళ్లేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని సర్వే చెబుతున్నది. 36-40 సంవత్సరాలు.. 61 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తులు వలస వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారని పేర్కొంది. ఇక 2023 లెక్కల ప్రకారం.. అల్ట్రా రిచ్‌గా జాబితాలో 2.83లక్షల మంది భారతీయులు ఉన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి నికర విలువ రూ.25కోట్ల కంటే ఎక్కువ. వారి మొత్తం సంపద రూ.2.83లక్షల కోట్లుగా అంచనా. సర్వే ప్రకారం.. 2028 నాటికి ఈ సంఖ్య 4.3లక్షలకు పెరుగుతుంది. వారి సంపద రూ.359లక్షల కోట్లకు చేరనున్నది.

## శామ్ సంగ్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం..
# ఏకంగా రూ.5,154 కోట్ల జరిమానా..!




దక్షిణ కొరియాకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ శామ్ సంగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. కంపెనీతో పాటు అధికారులకు 601 మిలియన్ డాలర్ల పన్నులతో పాటు జరిమానా విధించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.5,154 కోట్లు. టెలికాం పరికరాలకు సంబంధించిన దిగుమతి సుంకాన్ని తప్పించుకునేందుకు అవకతవకలకు పాల్పడిందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది భారత్‌లో కంపెనీ సుమారు రూ.8,183 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. భారీ పన్ను, జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, శామ్ సంగ్ టాక్స్ ట్రిబ్యునల్ లేదంటే కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నది. శామ్ సంగ్ కంపెనీ నెట్‌వర్క్ విభాగం 'రిమోట్ రేడియో హెడ్' అనే డివైజ్‌తో పాటు పలు టెలికాం పరికరాలను దిగుమతి చేస్తున్నది. ఈ డివైజ్ 4జీ కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ టవర్‌కు కీలకం. ఈ పరికరాలకు 10 నుంచి 20శాతం వరకు సుంకాలు విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ, దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఆయా పరికరాలను తప్పుగా వర్గీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి 2021 మధ్య దక్షిణ కొరియా, వియత్నాం నుంచి 784 మిలియన్ డాలర్ల (రూ.6,717కోట్లు) విలువైన పరికరాలు దిగుమతి చేసుకున్నా.. ఎలాటి పన్ను చెల్లించలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి. కస్టమ్ సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు పత్రాలను సమర్పించిందని ప్రభుత్వ విచారణలో తేలింది. సదరు కంపెనీ వ్యాపార నీతి, పరిశ్రమ ప్రమాణాలను ఉల్లంఘించిందని కస్టమ్స్ కమిషనర్ సోనాల్ బజాజ్ పేర్కొన్నారు. లాభాలను పెంచుకునే ఉద్దేశంతో మాత్రమే శామ్ సంగ్ అవకతవకలకు పాల్పడిందని కస్టమ్స్ అధికారులు పేర్కొంటున్నారు. 2021లో కస్టమ్స్ అధికారులు ముంబయి, గురుగ్రామ్‌లోని శామ్ సంగ్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత కంపెనీకి చెందిన సీనియర్ అధికారులను కస్టమ్స్ విచారించింది. ఆర్‌ఆర్‌హెచ్ ట్రాన్సీవర్ కేటగిరిలో ఉందని.. అది కూడా సుంకాలకు లోబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, కంపెనీ మాత్రం వ్యతిరేకించింది. ఆర్‌ఆర్‌హెచ్ ట్రానీవర్‌గా పని చేయదని, దాంతో టారిఫ్ మినహాయింపులకు అర్హత, దిగుమతి సుంకాలు విధించరాదని కంపెనీ వాదిస్తున్నది.

# వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి. యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరించింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. మరో వైపు డాలర్ మారకంతో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 85.78కి చేరింది. దీనికి తోడు వెనిజులా నుంచి చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునే దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో చమురు ధరలు బుధవారం భారీగా పెరిగాయి. భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ముడి చమురు ధరలు పెరిగే అవకాశం ఉండడంతో భారత స్టాక్స్‌పై ప్రత్యక్షంగా ప్రభావం పడే అవకాశం ఉన్నది.

## బీజేపీ అనాలోచిత నిర్ణయాలు 1948 నాటి
# కంటే దిగజారిన భారతీయ ఎగుమతులు










అచ్చేదిన్ తీసుకొస్తామంటూ పదకొండేండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. తన అనాలోచిత నిర్ణయాలతో అన్ని రంగాలనూ అస్తవ్యస్తం చేసింది. రూపాయి పతనం కనిష్ఠ స్థాయికి చేరుకోగా, ఇప్పుడు ఎగుమతుల్లోనూ దేశం అట్టడుగునకు దిగజారింది. స్వాతంత్ర్య కాలం నాటికి అంతర్జాతీయ ఎగుమతుల్లో దేశ వాటా 2.2 శాతంగా ఉండగా, ప్రస్తుతం అంతకన్నా తక్కువ 1.6 శాతం నమోదైంది. ఏడున్నర దశాబ్దాల కిందటితో పోల్చిచూస్తే దేశీయ ఎగుమతులు దారుణంగా పతనమవడం గమనార్హం. మరి, 'మేకిన్ ఇండియా ' ఆడంబరం ఏమైనట్టు? 'విశ్వగురు భారత్' ఎందుకిట్ల మారినట్టు? (స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, మార్చి 25 (నమస్తే తెలంగాణ ) : ఎగుమతులు ఎక్కువగా ఉన్న దేశం ఆర్థికంగా పుష్టిగా ఉంటుందంటారు ఆర్థిక నిపుణులు. ఎగుమతుల విలువ పెరిగితే.. అంతర్జాతీయంగా ఆ దేశానికి పరపతి పెరుగుతుంది. దౌత్య సంబంధాలు బలపడటంతో పాటు విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి. దేశీయంగా కంపెనీల సంఖ్య పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. అయితే, ప్రధాని నరేంద్రమోదీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అంతర్జాతీయంగా వివిధ అంశాల్లో దేశ పరపతి పడిపోతూనే ఉన్నది. కేంద్రంలోని బీజేపీ సర్కారు అనాలోచిత నిర్ణయాలతో తాజాగా దేశీయ ఎగుమతుల విలువ చరిత్రలో చూడనటు వంటి స్థాయికి దిగజారింది.

ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతం

కీలక రంగాల్లో ఎగుమతులు అంతకంతకూ పడిపోతున్నాయి. పెట్రోలియం, నేత వస్త్రాలు-దుస్తులు, సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, రత్నాలు-ఆభరణాలు వంటి కార్మిక శక్తి అధికంగా ఉన్న రంగాలు తీవ్ర నైరాశ్యంలోకి కూరుకుపోయాయి. గత ఫిబ్రవరిలో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 36.9 బిలియన్ డాలర్లకు పడిపోయింది. నిరుడు ఇదే నెలతో పోలిస్తే ఎగుమతుల్లో క్షీణత 10.9 శాతంగా రికార్డయ్యింది. ఏడాది వ్యవధిలో దేశీయ వస్తు ఎగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్ల మేర క్షీణించినట్టు తెలుస్తోంది. 1948లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2%గా నమోదవ్వగా.. 2025లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6%గానే రికార్డయ్యింది. అంటే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశీయ ఎగుమతులతో పోలిస్తే.. బీజేపీ ప్రభుత్వ హయాంలో వస్తు ఎగుమతుల వాటా మరింతగా పతనమైంది.

### మేకిన్ ఇండియా.. జోకిన్ ఇండియా

దేశీయ కంపెనీలను, ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తద్వారా ఎగుమతులను పెంచడానికంటూ 2014 సెప్టెంబర్ 25న 'మేకిన్ ఇండియా' పేరిట బీజేపీ సర్కారు ఓ ఆర్భాటపు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తయారీ రంగంలో ఏటా 12-14 శాతం వృద్ధిరేటును నమోదు చేస్తామని, 2022 నాటికి జీడీపీలో తయారీ రంగం వాటాను 25 శాతానికి పెంచి 10 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరగొట్టింది. అయితే, పదేండ్ల అనంతరం 'మేకిన్ ఇండియా' 'జోకిన్ ఇండియా'గా మారినట్టు గణాంకాలను బట్టి అర్థమవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 35,567 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) మూతబడినట్టు ఇటీవల ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం పార్లమెంట్ వేదికగా సమాధానమిచ్చింది. 2019 జూలై నాటికి దేశవ్యాప్తంగా 6.8 లక్షల కంపెనీలు మూతబడ్డట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆ ఏడాది పేర్కొనడం తెలిసిందే. దీన్ని బట్టి రోజుకు సగటున దేశవ్యాప్తంగా 300 కంపెనీలు మూతబడుతున్నట్టు కార్మిక హక్కుల కార్యకర్తలు చెప్తున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మేకిన్ ఇండియా అట్టర్‌ఫ్లాప్‌గా మారిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### ఎగుమతుల వాటా ఇలా..

1947-48లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 2.2 శాతం

2024-25లో అంతర్జాతీయంగా భారత వస్తు ఎగుమతుల వాటా 1.6 శాతం

దేశీయ వస్తు ఎగుమతుల విలువ

2024 ఫిబ్రవరిలో 41.4 బిలియన్ డాలర్లు

2025 ఫిబ్రవరిలో 36.9 బిలియన్ డాలర్లు

ఏడాది వ్యవధిలో పతనం 4.5 బిలియన్ డాలర్లు

ఎగుమతులు పెరిగితే లాభమేంటి?

దేశ పరపతి పెరుగుతుంది.

అంతర్జాతీయంగా ప్రాతినిధ్యం దక్కుతుంది.

విదేశీ కరెన్సీ నిల్వలు పెరుగుతాయి.

దేశీయంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

దౌత్య సంబంధాలు బలపడతాయి.

చిన్న దేశాలే బెటర్

నేత వస్త్రాలకు సంబంధించి బంగ్లాదేశ్, వియత్నాం వంటి చిన్న దేశాలు ఎగుమతుల్లో ఏటా 6 శాతానికి పైగా వృద్ధి నమోదు చేస్తుంటే, మన దగ్గర వృద్ధిరేటు ఒక్క శాతం కూడా ఉండట్లేదు. వస్త్ర పరిశ్రమకు కేంద్రం ఆశించిన స్థాయిలో ప్రోత్సాహకాలు ఇవ్వట్లేదని వ్యాపారులు చెప్తున్నారు.

### ఒక్క శాతమూ దాటట్లేదు

పాదరక్షల రంగంలో ప్రపంచ వాణిజ్య విస్తరణ 5 శాతం దాకా ఉన్నది. అయితే, భారత్‌లో ఇది ఒక్క శాతం కూడా మించట్లేదు.

ఆర్థిక వ్యవస్థకు నష్టమే

కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోతే, నిరుద్యోగం మరింతగా పెచ్చరిల్లవచ్చు. అదే జరిగితే, ఆర్థిక వ్యవస్థే అల్లకల్లోలమయ్యే ప్రమాదం ఉంది.

## కరెంటును స్టోర్ చేసుకుని క్యాష్ చేసుకోవచ్చు
# మార్కెట్లోకి కొత్త ప్రొడక్ట్.. ధర ఎంతంటే?




ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ప్యూర్ సరికొత్త రంగంలోకి అడుగుపెట్టింది. ఇళ్లలో, వాణిజ్య ప్రదేశాలలో, గ్రిడ్ స్థాయిలో ఉపయోగించే ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ 'ప్యూర్-పవర్' పేరుతో మార్కెట్‌లోకి తెచ్చింది. ఈ ఉత్పత్తులు విద్యుత్తును నిల్వ చేసి అవసరానికి తగినట్లు వాడుకోడానికి వీలు కల్పిస్తాయి. సాధారణ యూపీఎస్‌లలో ఉండే లెడ్ ఆక్సైడ్ బ్యాటరీలకు బదులుగా అత్యాధునిక లిథియం-అయాన్ బ్యాటరీలను ఉపయోగిస్తాయి. సౌర విద్యుత్తు వంటి సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి వచ్చే విద్యుత్తును అదనపు పరికరాలు లేకుండా నిల్వ చేయగలవు. ఉదాహరణకు, ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 'ప్యూర్-పవర్: హోం'ను వాడితే, ఇంటికి కావలసిన విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్మవచ్చు. నీతీ ఆయోగ్ సభ్యుడు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.కె.సారస్వత్ మంగళవారం హైదరాబాద్‌లోని నోవోటెల్‌లో ఈ ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభించారు. ప్యూర్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, "దేశమంతటా రానున్న 18 నెలల్లో 300 మంది డీలర్ల ద్వారా 'ప్యూర్-పవర్' ఉత్పత్తులను మార్కెట్ చేయనున్నాము" అని తెలిపారు. ఈ ఉత్పత్తులు యూపీఎస్‌లతో పోలిస్తే ఎన్నో విధాలుగా ప్రత్యేకమైనవని, నానో పీసీఎం మెటీరియల్ ద్వారా భద్రతను పెంచామని చెప్పారు. ప్రస్తుతం రెండు రకాలను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని, గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే 'ప్యూర్-పవర్: గ్రిడ్'ను వచ్చే ఏడాది లాంచ్ చేస్తామన్నారు. ఇళ్లలో, అపార్ట్‌మెంట్లలో వాడేందుకు 'ప్యూర్-పవర్: హోం' 3 కిలోవోల్ట్ ఆంపియర్ (కేవీఏ), 5 కేవీఏ, 15 కేవీఏ సామర్థ్యాల్లో లభిస్తుందని, ధర రూ.74,999 నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. దుకాణాలు, కార్యాలయాలు, టెలికాం టవర్స్ కోసం 25 కేవీఏ నుంచి 100 కేవీఏ సామర్థ్యం గల 'ప్యూర్-పవర్ కమర్షియల్'ను అందుబాటులోకి తెస్తున్నామని నిశాంత్ చెప్పారు. ఈ ఉత్పత్తులు డీజిల్ జనరేటర్ల అవసరాన్ని తగ్గిస్తాయని తెలిపారు. గ్రిడ్ స్థాయిలో విద్యుత్తును నిల్వ చేసే మూడో ఉత్పత్తి 'ప్యూర్-పవర్: గ్రిడ్' 20 అడుగుల పొడవైన కంటెయినర్‌లో ఇమడగలదని, దీనిలో నాలుగు మెగావాట్ల విద్యుత్తును నిల్వ చేయవచ్చని వివరించారు. సోలార్ పార్కుల్లో దీనిని ఏర్పాటు చేస్తే, విద్యుత్తు డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో సరఫరా చేయడానికి వీలవుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఈ ఉత్పత్తులను బుక్ చేసుకోవచ్చని, నెలాఖరు నుంచి డెలివరీ మొదలవుతుందని తెలిపారు.

### దేశ అభివృద్ధికి కీలకం

2070 నాటికి కర్బన్ ఉద్గారాలను సున్నాస్థాయికి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో విద్యుత్తు వాహనాలతోపాటు 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులు ఎంతగానో ఉపయోగపడతాయని నీతీ ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ స్పష్టం చేశారు. 2030 నాటికి వాహనాల్లో 40 శాతం విద్యుత్తుతో నడిచేలా చేయాలని ప్రభుత్వం తీర్మానించిందని, కోటి ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించిందని వివరించారు. అయితే, ప్రస్తుతం దేశంలో విద్యుత్తు వాహనాల సంఖ్య ఇరవై లక్షలకు మించడం లేదని తెలిపారు. విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ కోసం గ్రిడ్‌ను వాడితే గ్రిడ్‌పై అధిక భారం పడుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి 'ప్యూర్-పవర్' లాంటి ఉత్పత్తులకు ప్రాధాన్యత ఏర్పడుతోందని అన్నారు. బ్యాటరీల ధరలను తగ్గించేందుకు, మరింత సమర్థవంతమైన వాటిని తయారు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ సంస్థ సహ వ్యవస్థాపకుడు రోహిత్ వడేరా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంకాలమ్మ తిరునాల

## సాంప్రదాయ బద్ధంగా కుంకుమ బండి ప్రదర్శన



సింహాద్రిపురం( సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరులో అంకాలమ్మ తల్లి తిరుణాల అత్యంత వైభవంగా నిర్వహించారు వాటిలో భాగంగా నాగయ్య పల్లె నుండి కుంకుమ బండి ప్రదర్శన శోభాయమానంగా కన్నుల కనువిందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా అంకాలమ్మ గూడూరు లో జరిగే తిరుణాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి కుంకుమ బండి అలంకరణకు చీరలతో అలంకరిస్తారు. ఆ అమ్మవారికి ప్రతి ఇంటి నుండి చీరలు తీసుకువచ్చి ముస్తాబు చేయడం ఆనవాయితీగా చేయడం జరుగుతుందన్నారు. ఈ యొక్క కుంకుమ బండిని ఎంతో భక్తి శ్రద్ధలతో మేల వాయిద్యాలతో చెక్కభజన కోలాటాలతో సాయంకాలం వరకు ఈ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డ్ విషయంలో వైసీపీ ముస్లింలను నమ్మించి మోసం చేస్తోంది

## బీటెక్ రవి



పులివెందుల : పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషతో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో వైసీపీ రాదంతం చేస్తుంది లోకసభలో వ్యతిరేకంగా రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసింది వైసిపినే ముస్లింలును నమ్మించి మోసం చేసింది. మేము ఎన్ డి ఏ కూటమిలో ఉన్నాం కాబట్టే మేము వక్ఫ్ బోర్డు ఆస్తులకు అనుకూలంగా ఓటు వేయడం జరిగింది వైసీపీ లాగా మేము ద్వంద వైఖరి అవలంబించ లేదు మేము ఒకే దాని మీద నిలబడినాము. వక్ఫ్ బోర్డు ఆస్తులు విషయంలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరాడు కేంద్ర ప్రభుత్వం కూడా మేము చెప్పిన సవరణలకు ఆమోదం తెలిపింది.వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులు అధైర్య పడొద్దు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండానే సవరణలు చేసింది.పులివెందులలో ముస్లింలకు వైసీపీ చేసింది శూన్యం 40 ఏళ్ల నుంచి పులివెందులలో మీకు అండగా ఉన్న కూడా వాళ్ళకు వైస్ ఫ్యామిలీ చేసింది శూన్యం.ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలను కూడా మా కూటమి ప్రభుత్వం పరిష్కారం చేసి పులివెందుల ముస్లిం సోదరులకు అండగా నిలిచింది. ఈద్గా భూములను సర్వే చేసి ముస్లిం సోదరులకె ఇవ్వడం జరిగింది ఇది మాకు ముస్లిం సోదరుల మీద ఉన్న చిత్తశుద్ధి. కరోనలో పులివెందుల వైసీపీ మైనార్టీ నాయకుడు రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే కూడా చూడటానికి కూడా పోలేదు వైస్ ఫ్యామిలీ వాళ్ళు మీకోసం అంత చేస్తే కనీసం చనిపోతే చూడటానికి కూడా పోలేదు మాకు వాళ్లు ఓట్లు వేయకున్న కూడా కరోనలో ధైర్యంగా రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే చూడటానికి వెళ్ళడం జరిగింది.అది మాకు ఉన్న నిబద్ధత .వైసీపీ డ్రామాలు ఆపితే బాగుంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష,ఖాసీం, పులివెందుల టీడీపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరదయ్యపాలెంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు



వరదయ్య పాలెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణంలో మండల అధ్యక్షులు యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సిద్ధలయ్య స్వామి గుడిలో సీఎం చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు జరిపించారు.తదుపరి వరదయ్య పాలెం బస్టాండ్ వద్ద టీడీపీ నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరదయపాలెం మండల అధ్యక్షులు యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరిచిన పథకాలన్నీ చంద్రన్న ఒక్కొక్కటిగా అమలు పరచుకుంటూ వస్తున్నారని అదేవిధంగా యువతకు ఉపాధి కలిగించే విధంగా మెగా డీఎస్సీ విడుదల చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు చంద్రబాబు అభిమానులు పాల్గొన్నారు.

# నిరంజన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



పులివెందుల:: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన నిరంజన్ అనే వ్యక్తి అనారోగ్యంతో ఫిబ్రవరి నెల 27వ తేదీన మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న 1996 -97 రవీంద్రనాథ పాఠశాలకు చెందిన బ్యాచ్ తో పాటు1997 -99 ఇంటర్ బ్యాచ్ సంబంధించిన స్నేహితులు, బ్యాచ్19 99- 2002 డిగ్రీ కాలేజ్ బ్యాచ్ కి సంబంధించిన స్నేహితులు సుమారు లక్ష 8 వేల రూపాయలను నిరంజన్ కుటుంబ సభ్యులైన వారి తల్లికి అక్కలకు స్నేహితులైన రమణయ్య సురేంద్రబాబులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పం అలవర్చుకొని తమ వంతు సహకారాల అందించాలన్నారు. అనారోగ్య కారణంగా మనందరి మధ్య నుంచి నిరంజన్ దూరం అవడం చాలా బాధాకరమన్నారు వారి కుటుంబ సభ్యులకు స్నేహితులు సహా సహాయ సహాయ సహకారాలత ఒక లక్ష ఎనిమిది వేల రూపాయల నగదును వారి ఇంటి వద్దకు వెళ్లి నిరంజన్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి కృష్ణారెడ్డి, వెంగముని, లాయర్ తులసిరామ్, కేఎం పవన్ తో పాటు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# ఉరి వేసుకొని యువకుడు చింతకుంట హరినాథ్ రెడ్డి ఆత్మహత్య.



గార్లదిన్నె : మండల పరిధిలోని చిన్నజాలాపురం గ్రామానికి చెందిన చింతకుంట ఆదిరెడ్డి. ఓబుళమ్మ కుమారుడు చింతకుంట హరినాతరెడ్డి(28) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హరినాథ్ రెడ్డి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తు. ఇంటి వద్ద వ్యవసాయ పనులు చూస్తూ ఉండేవాడు. కుటుంబ సభ్యులు. స్థానికుల వివరాల మేరకు శనివారం రాత్రి ఇంటి వద్ద నుండి తోటవద్ద పడుకోవడానికి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల నాయకుడు బొమ్మన శ్రీరామ్ రెడ్డి చిన్నజాలల పురం గ్రామానికి వెళ్లి హరినాథ్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సందడిగా పూర్వ విద్యార్థుల( అల్యూమిని) సమ్మేళనం



పులివెందుల: అర్బన్ : పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నందు 19 మరియు 20-2025 వ తేదీలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని '25" పేరిట ఈసీఈ డిపార్ట్మెంట్ నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సమ్మేళనానికి కళాశాలలో చదివి వివిధ సంస్థలలో పనిచేస్తున్న సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను, పరిచయాలను పునరుద్ధరించుకోవడానికి పూర్వ విద్యార్థుల( అల్యూమిని)ఒక చక్కటి వేదిక. ప్రస్తుతం చదువుతున్న వారికి సలహాలు,సూచనలు ఇస్తూ ఉన్నత స్థాయికి ఎదగడానికి తోడ్పాటు అందించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థుల మధ్య సంబంధాలను బలపరచడంలో,విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పడుటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినందుకు సంతోషంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా ఈసీఈ డిపార్ట్మెంట్ హెచ్. ఓ.డి షేక్ తాజ్ మహబూబ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు కళాశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. అనంతరం ప్రస్తుత విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వినయ్ కుమార్ ( సైబర్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్, సీనియర్ మేనేజర్ హైదరాబాద్) బాలకృష్ణ( ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్ సర్వీస్, 2021), డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఒడిశా) మీరు తీసుకునే ప్రతి పరీక్ష, మీరు గడిపే ప్రతిరోజు మీ భవిష్యత్తును తీర్చిదిద్దే సాధనాలే. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గిరి ప్రసాద్, ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, అల్యూమిని ఆర్డినేటర్ డాక్టర్ ఎం. సాంబయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. రవీంద్రారెడ్డి, అధ్యాపక,అధ్యాపకేత్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి



వృద్ధులకు ఉచితంగా మాత్రలు, బ్రెడ్ మరియు పండ్లను పంపిణీ చేశారు. బిపి,షుగర్ ఇతర వైద్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచిత మాత్రలు మెడికల్ సిబ్బంది వారు అందజేశారు. అనంతరం జన్మదిన వేడుకలను ప్రజలు, టిడిపి,



కూటమి శ్రేణుల మధ్య ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కేకు కోసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి మరియు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని శింగనమల నియోజకవర్గం ప్రజల తరఫున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా ముఖ్యమంత్రిశ్రీ నారా చంద్రబాబు నాయుడు 75 వజన్మదిన వేడుకలు...



నార్పల : 20.. మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో ఆలం కాంప్లెక్స్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సమీపాన ప్రజలందరి మధ్యలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. శ్రీ సత్య సాయి అనాధాశ్రమం, కురగానిపల్లి గ్రామంలో చెన్నకేశవ వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు పిట్టు రంగారెడ్డి, సాగునీటీ సంఘము అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు,కన్వీనర్ ఎర్రినాగప్ప, వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ తలారి కుళ్లాయప్ప, సీనియర్ నాయకులు మదమంచి ప్రతాప్, తిప్పన్న, లక్ష్మి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పి ఎల్ లక్ష్మి నారాయణ, చంద్రబాబు, రాజన్న, నడిమిదొడ్డి నారాయణ స్వామి,నాగర్జున, ప్రకాష్, ప్రకాష్, నాగిరెడ్డి, నడిమింటి రాము, గణేష్, యూనిట్ ఇంచార్జ్ లు, గ్రామ కమిటీ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి కూపాన్ని తొలగించండి

## టిడిపి మండల పరిశీలకుడిని చుట్టు ముట్టిన మహిళాలు



వేంపల్లె : వేంపల్లెలోని శ్రీరాంనగర్ ప్రాంతంలోని కాలేజీ రోడ్డులో ఉన్న మురికి కూపాన్ని తొలగించాలని అ ప్రాంత మహిళలు టిడిపి నేతలను కోరారు. ఆదివారం టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డిలు శ్రీరాంనగర్ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ నేపథ్యంలో కాలేజీ రోడ్డులోని గంగమ్మ గుడి సమీపంలో ఉన్న మహిళలు మాకుమ్మడిగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డిలను చుట్టు ముట్టి మురికి సమస్యను వారి దృష్టికి తెచ్చారు. గత 3 నెలల నుండి రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో పాటు వ్యాధులు సోకుతున్నట్లు మహిళాలు వాపోయారు. పారిశుధ్య పనులు చేయక పోవడంతో మురికి అంతా రోడ్డుపై నిల్వడంతో అ రహదారి వెళ్ళే వారు కూడ చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తహశీల్దార్, ఎంపిడిఓ, గ్రామ సచివాలయాలకు వెళ్లే రహదారి అని అలాంటి రహదారిపై మురికి నీరు నిల్వ ఉన్న అధికారులు కూడ పట్టించుకోవడం లేదని పిర్యాదు చేశారు. దుర్వాసన కూడ వెదజల్లుతుండడంతో రాత్రి సమయంలో కూడ ఇంట్లో నిద్ర పోలేక పోతున్నట్లు మహిళాలు చెప్పారు. కాబట్టి మురికి తొలగించి తమ ఇబ్బందులను తొలగించాలని కోరారు. దీంతో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లోగా రోడ్డుపై మురుగునీరు నిల్వ లేకుండా చేయిస్తానని హమీ ఇచ్చారు. పంచాయతీ అధికారులు కూడ కాలేజీ రోడ్డులోని గంగమ్మ గుడి సమీపంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించాలని కోరారు. వేసవిలో త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టుతున్నట్లు తెలిపారు. ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కూడ ఆయా ప్రాంతాల్లో బోర్లు వేస్తున్నట్లు చెప్పారు. ఈయన వెంట టిడిపి నేత వేమా కుమార్, ఈశ్వరయ్య, మహమ్మద్, పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

వేంపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సిఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో 75 కేజీల కేక్ ను ఏర్పాటు చేశారు. దీంతో తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిలు కేక్ కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు వయస్సు అనేది ఒక సంఖ్య మాత్రమేనని ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం నవ యవకుడికి గా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రధాతనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల, రైతులు, నిరుద్యోగుల, కార్మికుల ప్రయోజనాల కోసం సిఎం చంద్రబాబు అనేక పథకాలతో పాటు పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు ప్రజా మేధావి అన్నారు. వంద సంవత్సరాలు జీవించాలని ప్రతి ఒక్కరూ చంద్రబాబును ఆశ్వీరదించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, రామగంగిరెడ్డి, వేమ కుమార్, మహమ్మద్, పీరా సాహెబ్, వీరభద్ర, అల్లాబకష్, బిజెపి నాయకులు సుష్మాతో పాటు పలువురు టిడిపి నేతలు భారీ సంఖ్యలో హాజరైనారు.

# పేద ముస్లింల ప్రయోజనాల కోసమే వక్ఫ్ చట్ట సవరణ భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లి : దేశంలో దశాబ్దాలుగా పేద బడుగు బలహీన ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం యువతకి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయడానికే వక్ఫ్ చట్టం 2025 ప్రధాని మోడీ గారు తీసుకురావటం జరిగిందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక బీజేపీ నాయకులతో కలసి వక్ఫ్ (సవరణ)చట్టం2025 సారాంశం వివరణ పేరుతొ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే సంపదని పేద ముస్లింల యొక్క వైద్యానికి విద్యకి ముస్లిం వితంతువులు యొక్క పోషణకి ముస్లిం యువతకి ఉపాధి ఉపయోగపడాలని ఉన్నా ఇన్ని దశాబ్దాలుగా వాళ్లకి అన్యాయం చేసి కొంతమంది దాన్ని వారి స్వప్రయోజనాలకి వాడుకున్నారని తెలిపారు ఈ దోపిడీనీ ఈ చట్టం అరికట్టడంతో పాటు , నిరుపేద ముస్లింలను ఆదుకుంటుందని అన్నారు. వక్ఫ్ కేంద్ర రాష్ట్ర బోర్డులలో ఇకపై తప్పనిసరిగా ముస్లిం మహిళలకు బలహీన వర్గ ముస్లింకి చోటు దక్కుతుందని చెప్పారు ఆ విధంగా చట్ట సవరణ చేశారని, వీరికి దశాబ్దాలుగా ఈ అవకాశం దక్కలేదని పేర్కొన్నారు. వక్ఫ్ చట్టం 2025 పై అన్ని వర్గాల ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కలిగించటానికి జాతీయస్థాయిలో కార్యక్రమానికి బిజెపి శ్రీకారం చుట్టిందని దీనిలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధీశ్వరి గారి ఆదేశాలతో వచ్చే రెండు వారాలపాటు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు దీనిలో భాగంగా వక్ఫ్ చట్టం సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాల పంపిణీ, వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడటం, జిల్లా రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించడం వంటివి ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్, మునగల వెంకటరమణ ప్రసాద్ రెడ్డి, మునగల చంద్ర, ప్రసాద్, చరణ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి మండల కేంద్రంలో ని అగ్నిమాపక వారోత్సవాలు



వేంపల్లి : వేంపల్లె మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వేంపల్లె అగ్నిమాపక కేంద్రాధికారి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో 7వ రోజు ముగింపు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేంపల్లె అగ్నిమాపక కేంద్రం పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల మైనారిటీ బాలికలు ప్రిన్సిపాల్ .సుగుణమ్మ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హాజరు కావడం జరిగింది అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమమలో అగ్నిమాపక పరికరాలు గురించి, అవి ఏవిధంగా ఉపయోగపడతాయి అనే విషయాల గురించి అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్మెన్లు రామకృష్ణ, హరిబాబు ,డ్రైవర్ ఆపరేటర్ శివకుమార్ ,ఫైర్మెన్లు సంజీవ రెడ్డి,ఉత్తమారెడ్డి, హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అగ్ని ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 101 మరియు వేంపల్లె ఫైర్ స్టేషన్ ఫోన్ నెంబర్ 9441768101 కు కాల్ చేసి తెలిపాలని సూచించారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రన్న75 వ జన్మదిన వేడుకలు

## పాలనాదక్షునికిజి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిటెక్ రవి



పులివెందుల : పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని బీటెక్ రవి వారి సతీమణి లత మరియు పులివెందుల నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజా సేవలో సుదీర్ఘ కాలం చంద్రబాబు ఉండాలని తెలుగు రాష్ట్ర పాలనాదక్షునికిజి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిటెక్ రవి తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కుంగిపోయి అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై శాంతిభద్రతలు క్షీణించిపోయిన రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం నారా చంద్రబాబు నాయుడు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యమని, అటువంటి పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలని మరోసారి తెలుపుతూ, నాలుగో పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమని బీటెక్ రవి కొనియాడుతూ భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి



అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, బిజెపి శశిభూషణ్ రెడ్డి, హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ భాష, నల్లగారి భాస్కర్ రెడ్డి, లింగాల మండల నాయకులు సంజీవరెడ్డి, తుగుట్ల మధుసూదన్ రెడ్డి ,సిద్ధారెడ్డి, కొరియర్ ప్రసాద్, కాసిం వలి, జగన్, సమ్మద్,ఉమ్మర్, పులివెందుల నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్సీ కాలనీలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



పులివెందుల : పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్సి కాలనీలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఎస్సీ కాలనీలో నిర్వహించడం ఆ కార్యక్రమాలకు తాను హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తోందని, దేశంలోనే ఎస్సీ వర్గీకరణ చేసిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలిపారు . చంద్రబాబు నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో దీవించాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబా ఫక్రుద్దీన్ అక్రమ షాకీర్ బాలుడు కిరణ్ నాగరాజు , ఎం నరసింహులు, ఆకాష్, జగన్, నరసింహ, ఉదయ్ , ప్రసాద్, యూ ఓబులేష్, ఓబుళమ్మ , దేవీ, భవాని , నాగేశ్వరీ , లక్ష్మి దేవి,వి లక్ష్మి దేవీ యూ, సోప్నా బాలనరసింహ ,పి బేబీ, మస్తాన్ అమ్మ ,వి స్వాతి, పి ఆదిలక్ష్మి, కె మరోజమ్మ, తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

## పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి

పులివెందుల : పులివెందుల పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, బిజెపి నాయకుడు శశిభూషణ్ రెడ్డి అధ్యక్షతన తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా 75 కేజీల కేకును తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో బీటెక్ రవి చేతులమీదుగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడుకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటూ మరోసారి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, చంద్రబాబు నాయుడుకు వంద సంవత్సరాలు పూర్తి కావాలి అంటే ఇంకా 25 సంవత్సరాలు కాలం మిగిలి ఉందని, 2040 వరకు తెలుగు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండేందుకు దేవదేవుడు ఆయురారోగ్యాలతో ఆశీర్వచనాలు అందించాలని, అదేవిధంగా రాష్ట్ర భవిష్యత్తు ఒక చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని, రాష్ట్రం సుభీక్షంగా ఉండాలంటే ప్రజల ఇప్పుడు ఇస్తున్నటువంటి ఆధార అభిమానం సహకారం తో చంద్రబాబు నాయుడుకు దేవదేవుడు దీర్ఘాయుష్షు ప్రసాదించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాడని, అంతేకాకుండా తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తుంచుకొని వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నటువంటి వ్యక్తి ఏకైక వ్యక్తి చంద్రబాబును అని అన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల

# భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయం

## రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొమ్మలసత్రం బ్రిడ్జి క్రింద వున్న వారి విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భరత జాతికి ఎనలేని సేవలు అందించారని.... ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని మంత్రి అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.అనంతరం మున్సిపల్



కార్యాలయ ఆవరణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ, కార్యాలయం ఎదుట మొక్కలు నాటే



కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి,



ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబూన్నిసా, దళిత



సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తి కోసం మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలి



:నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం నందు చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడి జీవిత చరిత్రను మరియు అతను ఎదుర్కొన్న అవమానాలను వివరిస్తూ ఆయన ఆశయాల స్ఫూర్తి కోసం మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని అంబేద్కర్ కలలుగన్న సమాజం అంటరానితనం లేనటువంటి సమాజం కుల రహిత సమాజం ఆర్థిక అంతరాలు లేనటువంటి సమాజం బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం అనే లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు అంబేద్కర్ పాటలు నడవాలని ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు సాగాలని అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి దేశానికి దిశా నిర్దేశాన్ని చూపినటువంటి మహా నాయకుడిని ఇంకా ఒక జాతికి ఒక కులానికి అంటగడుతూ మాట్లాడడం బాధాకరమని ఆయన మన భారతజాతికి మార్గదర్శకుడని మహోన్నతమైన వ్యక్తి అని రాజ్యాంగ రచనలు భాగంగా ముసాయిదా కమిటీని ఏర్పాటు చేస్తే ఆ కమిటీలో సభ్యులుగా ఉన్న అగ్రవర్ణాలు ఎవరు సహకరించకపోయిన కఠోర దీక్షతో భారత రాజ్యాంగాన్ని పూర్తి చేసి భారత జాతికి అంకితం చేసిన మహా నాయకుడు అని గుర్తించాలని ఆయన ఒక కులానికో ఒక జాతికో నాయకుడు కాదని యావత్ భారతదేశానికి మహా నాయకుడు అని ఆయనను ప్రపంచ దేశాలు అన్ని మహా మేధావిగా గుర్తించి ఇంగ్లాండు లండన్ క్రీం బిడ్జి లాంటి పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవిస్తూ ఉంటే మన భారత దేశంలో ఇంకా ఆయనను ఒక జాతికి ఒక కులానికి అంటగట్టడం బాధాకరమని ఆయనను మన భారత జాతిలో మహా నాయకుడిగా గుర్తించాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా మనం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి తరిగోపుల నాగేశ్వరరావు మరియు కౌన్సిలర్లు సత్యనారాయణ, చాంద్బాషా, లాలు, టిడిపి నాయకులు శంకర్ గౌడ్ నాగన్న నాగరాజు జాన్ జమాల్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పార్లపల్లి లో రైతన్న బండిపై ఘనంగా రాజ్యాంగ నిర్మాత 134వ జయంతి వేడుకలు.

ఎమ్మిగనూరు గ్రామీణ, : కర్నూలు జిల్లా,యమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లి గ్రామం లో



సోమవారం దళిత అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రైతులు, దళిత అంబెడ్కర్ యువజన సంఘం యూత్ సభ్యులు, ప్రజలు, ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాలు పాల్గొని డా, బి ఆర్. అంబెడ్కర్ జయంతి ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డా, బి ఆర్. అంబెడ్కర్ చిత్రపటం ను రైతన్న బండిపై ఉంచి గ్రామ పురవీధుల గుండా బాణా సంచా పేల్చి ఊరేగింపు చేసి రాజ్యాంగ నిర్మాత 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా, బి ఆర్. అంబెడ్కర్ ఒక చిన్న కుగ్రామం లో పుట్టి, అత్యంత కటిక పేదరికాన్ని చవిచూసిన మహానుభావులు అని, అటువంటి సమయం లో ఈ కటిక పేదరికం పోవాలంటే చదువుతోనే సాధ్యం అని తలంచి, ఎన్నో సంస్కృణలు చేసిన గొప్ప వారని కొనియాడారు. భారతదేశం లో ఎంతటి వారైన ఈరోజు స్వేచ్చగా జీవిస్తున్నారంటే అది భారత రాజ్యాంగం ను రచించిన ఏకైక దీక్సూచి ధ్రువతార, రాజ్యాంగ నిర్మాత డా, బి ఆర్. అంబెడ్కర్ అని కొనియాడారు.

## మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి

### పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్

కర్నూలు : మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ పిలుపునిచ్చారు. కర్నూల్ పట్టణంలో కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సభకు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా విచ్చేసిన పీ డీ ఎస్ యూ రాష్ట్ర




అధ్యక్షుడు కె.భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. యువ గళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తా అని చెప్పి నేడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3600 కోట్ల ఫీజులు బకాయిలను విడుదల చేయాలి. తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు దామోదర్, పీవైఎల్ నాయకుడు ఇమామ్ భాష, సురేష్ , రాజు, తేజ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




:తుగ్గలి :- భారత రాజ్యాంగ రచయిత, భారత రత్న బిరుదాంకితుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలొ ఆర్ఐ వెంకటరాముడు ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్ లో యస్ఐ మల్లికార్జున తన పోలీస్ సిబ్బందితొ కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రామాంజనమ్మ, ఎంపీపీ గౌరవసలహాదారుడు హనుమంతు ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జొన్నగిరి లోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలొ మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, వార్డెన్ రమేష్, సర్పంచ్ ఓబులేష్, విద్యాకమిటి ఛైర్మెన్ మిద్దె రవి, ఏఈ ఏజాజ్ లు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు....

నంద్యాల. భారత రాజ్యాంగ నిర్మాత, అందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు..... జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ గారు మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, దేశానికి ఎన్నోసేవలు అందించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించినారు.సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలనకు మరియు మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేసిన మహనీయుడని స్మరించుకోవడం చాలా సంతోషం అని తెలియజేశారు. బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం, దేశంలోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నతవర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్. అలాంటి మహనీయుడి జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని,సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో మహిళలకు సముచిత స్థానంను కల్పించిన విజ్ఞాన వేత్తన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు,





సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడు , అలాగే యూనిఫామ్ సర్వీసులో ఉన్న మనం అందరం కూడా ఏలాంటి కుల, మత భేదాభిప్రాయాలు లేకుండా కలసి ఉండాలని డా.బిఆర్ అంబేద్కర్ రూపించిన మార్గంలో నడచి సమాజానికి, దేశానికి అవసరమైన




సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ తెలిపారు.

## శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి తెప్పోత్సవం మహోత్సవం ఘనంగా నిర్వహణ



: గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన పవిత్ర తలపాకల వద్ద వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన తెప్పోత్సవం ఆధ్యాత్మిక శోభతో అద్భుతంగా సాగింది. ఈ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొని గోవింద నామస్మరణలతో తీర్థయాత్ర వాతావరణాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా మారిన తెప్పోత్సవం కార్యక్రమాన్ని గౌరవ గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు స్వయంగా తమ కుమారుడు శ్రీ దివ్యష్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. భక్తజన సమక్షంలో శ్రీ లక్ష్మీదేవి, భూదేవి సమేత రంగనాయక స్వామి ఉత్సవ విగ్రహాలను లక్ష్మమ్మ వనం వద్ద నుంచి ఊరేగింపుగా, హారతులతో, మంగళవాయిద్యాల మధ్య స్వామి సన్నిధికి నెమలిగుండం వరకు గౌరవంగా తీసుకువచ్చారు. అనంతరం ప్రకృతి సోయగాలతో నిండిన పర్వత శ్రేణుల మధ్య, సుందరంగా అలంకరించబడిన తీర్థపుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై స్వామివారి విగ్రహాలతో ఉత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే గారు భక్తులతో కలిసి గోవింద నామస్మరణ చేస్తూ తెప్పను ప్రయాణింపజేయడం, భక్తులతో మమేకమవడం

## శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ప్రారంభించిన గౌరవ శాసన సభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు.

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా,:గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలు రైతుల ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా, వారి కృషిని గుర్తించేందుకు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జతలకు ప్రోత్సాహక బహుమతులు ఈ దిగువ తెలిపిన విదంగా ప్రకటించారు. ప్రథమ బహుమతి:



?1,00,000? ద్వితీయ బహుమతి: ?70,000? తృతీయ బహుమతి: ?50,000? చతుర్థ బహుమతి: ?30,000? పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎడ్ల జతకు ప్రోత్సాహక బహుమతి: ?5,000? ఈ పోటీలు రైతుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంలో, వారి శ్రమకు గౌరవాన్ని చాటడంలో, మరియు గ్రామీణ సంప్రదాయాలను ప్రోత్సహించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రామదుర్గంలో గడ్డివాములు దగ్ధం భారీగా ఆస్తి నష్టం



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామంలో ఆదివారం రాత్రి 11 సమయంలో గడ్డివాములకునిప్పు అంటుకొని సుమారు పదికి పైగా గడ్డివాములు దగ్ధమయ్యాయి. రైతులకు భారీగా నష్టం సంభవించింది. పశుగ్రాసం మొత్తం ఖాళీ బూడిదైపోయింది. ప్రభుత్వం పశుగ్రాసం అందించి రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## మహనీయుని ఆదర్శంగా తీసుకొని జీవించాలి



కర్నూలు : : కర్నూలు జిల్లా పాణ్యం అసెంబ్లీ కల్లూరు అర్బన్ -1 పరిధిలోని శ్రీశ్రీశ్రీ మాతమారెమ్మ దేవాలయం సర్కిల్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పూలమాల వేసిన అనంతరం ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షుడు పాములకుమార్ శాలువతో సత్కరించిన ఈకార్యక్రమంలో వేల్పులగోపాల్ జాంబవ మాట్లాడుతూ రాజ్యాంగంలో వున్నటువంటి విషయాలను యావత్ సమాజం పాటించాలని వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడాలి మోస పూరిత వ్యవహారాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి నిధులు తప్పు ధోవ పట్టకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు గీతమాధురి జి యస్ నాగరాజు యాదవ్ తారకేశ్వర్ రెడ్డి మోహన్ రావు మాజీ మండల అధ్యక్షులు యం గంగాధర్ మండలాధ్యక్షులు యన్ రామాంజనేయులు మండల ప్రధానకార్యదర్శి చిరంజీవి శ్రీశ్రీశ్రీ మాత మారెమ్మ దేవాలయం పెద్దలు మీసాలవెంకటేశ్వర్లు లింగన్న దాసు శ్రీరాములు అశోక్ తదితరులు పాల్గొన్నారు అనంతరం సాయంత్రం బాబు జగ్ జీవన్ రామ్ సర్కిల్ నుండి రాజ్ విహార్ సర్కిల్ వరకు బారి ర్యాలి నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

## అంగ రంగ వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు.

### పులివెందులలో టిడిపి కార్యకర్తల సంబరాలు



పులివెందుల : తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసంలో భూమిరెడ్డి ఉమాదేవి, తెలుగు తమ్ముళ్లతో మరియు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూమి రెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించేలా భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడు ఆశీర్వదించాలని మరోసారి చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి వి. రమణ ,రమేష్ రెడ్డి ,వేమీరెడ్డి,బొజ్జ మైసూరా రెడ్డి ,భాస్కర్ రెడ్డి , చాలమా రెడ్డి , రమణ రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు, శివ రెడ్డి,మల్లెల శ్రీను,మహేష్,భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందస్తు జన్మదిన వేడుకలు

### పిల్లల ఆటవిడుపు కోసం వసతి గృహానికి క్యారమ్ బోర్డు బహుకరించిన టీఎన్ఎస్ఎఫ్ బృందం

### ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ 24వ డివిజన్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి



కడప : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కడప పట్టణంలోని బాలికల వసతి గృహంలో ముందస్తు జన్మదిన వేడుకలు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకు కోసి విద్యార్థినులకు స్వీట్లు పంచి ఆంధ్రరాష్ట్రానికి చంద్రబాబు నాయుడు యొక్క ఆవశ్యకతను వివరించారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు బిల్లా నవీన్, అమృత్, భారత్ సింహ, భాష, వినోద్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

### ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి..



కడప : రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు రాయలసీమ జోనల్ కార్యాలయం కడప నగరం స్థానిక వై జంక్షన్ లో గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందికి టెక్నాలజీని పరిచయం చేసిన భవిష్యత్ సృష్టికర్త చంద్రబాబు నాయుడు గారని, ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్ది వారికి ఎన్నో అవకాశాలు కల్పించారని, ఒక రాజకీయ నాయకుడిగా, ఒక ప్రజా సేవకునిగా , రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సేవలు వెలకట్టలేనివని, అలాంటి మహా నాయకునికి ఆ దేవదేవుని ఆశీస్సులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో మరింతగా దూసుకుపోతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, అలాగే ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచ పటంలో నిలబెట్టేలా భగవంతుడు ఆయన అండగా నిలుస్తూ, శక్తి సామర్థ్యాలను అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, కడప నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు, నాయకులు సందీప్, ప్రమోద్, కిరణ్, సాయి, జయసింహ,తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు..




కడప : ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, 24వ డివిజన్ టిడిపి ఇన్చార్జి అశోక్ రెడ్డి విద్యార్థుల ఆటవిడుపు కోసం వసతి గృహాలకు క్యారమ్ బోర్డులు బహుకరణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కడప యోగివేమన విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద వై.వి.యు టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థులతో కలిసి బాణా సంచా పేల్చి, భారీ కేకు కోసి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చి 75 సంవత్సరాల వయసులో కూడా నవయువకుడిలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరంతరం కష్ట పడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అలుపెరగని అవిశ్రాంత శ్రామిక కృషీవలుడు సీఎం చంద్రబాబు అన్నారు. తన విజనరీతో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు దూసుకెళ్తుందన్నారు. గత 7 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగులకు 16,347 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి తీపి కబురు అందించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారికి యోగి వేమన వర్సిటీ విద్యార్థులు తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి హమీద్, ఫరీద్, వై.వి.యు నాయకులు భరత్ సింహా, అమృత్ కుమార్, రవి, అశోక్, రాజశేఖర్, తిరుమల రాజు, గిరి ప్రసాద్, కార్తీక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకునేలా చంద్రబాబు నాయుడు నిభగవంతుడు ఆశీర్వదించా

### హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా



పులివెందుల : నిత్య యవ్వనంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపించే సత్తా ఆ భగవంతుడు చంద్రబాబు నాయుడుకు కల్పించాలని హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను 75 కేజీల గల కేకును బీటెక్ రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు తెలుగు తమ్ములు అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకునేలా భగవంతుడు దీవించాలని, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాబు ఉండటం ప్రజలు చేసుకున్న అదృష్టమని దేశంలోనే పేరెన్నిక గన్న హేమాహేమీలలో ఒకరుగా ప్రసిద్ధి చెందిన బాబు నిత్య యవ్వనంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపించే సత్తా ఆ భగవంతుడు ఆయనకు కల్పించాలని పేర్కొన్నారు.. ఈ జన్మదిన వేడుకలలో నల్లగారి భాస్కర్ రెడ్డి గంగాధర్ రెడ్డి, కాశీం వలి, ఉమ్మర్, సమ్మద్, తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా, టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే.

### రాష్ట్రానికి దాపురించిన రాహుకేతువులు.

### డాక్టర్ ఎన్ తులసి రెడ్డి..



కడప : వైకాపా,టిడిపి లు రాష్ట్రానికి రాహు కేతువులు గా దాపురించాయని, దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం "ఇందిరా భవన్" లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ అర చేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు,వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసి వెళ్లి పోయింది. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్ర బాబు ప్రభుత్వం పని తీరు. మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయి. అప్పుల విషయం లో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది. బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోంది. సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపింది.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు.యువతను నమ్మించి మోసగించడం జరిగింది.తల్లికి వందనం పథకం తల్లికి మోసం పథకంగా తయారయింది. అన్న దాత సుఖీ భవ పథకం అన్న దాత దుఃఖీ భవ పథకం గా తయారయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. ఆడ బిడ్డ నిధి అడ్రస్ లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు,50 ఏళ్లకే పెన్షన్ హామీ మరచిపోయింది. వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది.ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా చేసింది. రాష్ట్ర సచివాలయం విషయం లో డబ్బు దురినియోగం జరుగుతోంది. కేవలం 616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారు.కానీ ఆంధ్ర ప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రు1151 కోట్లు ఖర్చు చేశారు.మళ్ళీ రు 4689 కోట్లు అప్పు తెచ్చి నిర్మిస్తున్నారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారు.మళ్ళీ 2025 మే 2 న శంఖు స్థాపన చేయబోతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రం లో వ్యవసాయం పండుగ కావాల న్నా,మహిళలు మహారానులు కావాలన్నా,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం రావాలన్నా,రాయలసీమకుఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ రావాలన్నా,సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా రావాలన్నా గ్రాండ్ ఓల్డ్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలన్నారు. జిల్లా కమిటీ నాయకులకు తులసి రెడ్డి సన్మానం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, కార్యదర్శి భవన్ ఏకాదశి రెడ్డి లను తులసి రెడ్డి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిక కడప నగరంలోని 36వ డివిజన్ (ఖలీల్ నగర్) నుండి అమానుల్లా ఖాన్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, కార్యదర్శి భువన్ ఏకాదశి రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, ఎన్. ఎస్. యు. ఐ. రాష్ట్ర కార్యదర్శి సంగటి చిన్న సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్

## ఈస్టర్ పర్వదిన సందర్భంగా దివ్యాంగులకు కోలాప్రసాద్ నిత్యవసరాల వితరణ



పులివెందుల : సమస్త మానవాళి పాపప్రక్షాళన కోసం తన శరీరాన్ని శిలువకు అర్పించి, ప్రజలకోసం రక్తాన్ని చిందించి, గుడ్ ఫ్రైడే నాడు ఆ పరలోకాన్ని చేరుకుని, తనఅద్భుతమైన మహిమలతో ఈస్టర్ పర్వదినం రోజు పునరుద్ధానమై, తనను నమ్ముకున్న మానవాళి కోసం తనపవిత్రరక్తాన్ని చిందించి, పాప ప్రక్షాళన గావించిన త్యాగమూర్తి ఆ యేసుక్రీస్తు అని, ఆయన తిరిగి జన్మించిన, క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన ఈస్టర్ పర్వదినంరోజున కోలా ఫౌండేషన్ చైర్మన్ కోలాప్రసాద్ పులివెందుల పట్టణంలోని అవయవాలు లేని దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేయడం అభినందించదగ్గ విషయమని, ఆయన సమాజంలోని నిరుపేదలు, అనాథలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర అన్ని వర్గాలకు విస్తృతంగా సేవాకార్యక్రమాలు చేపడుతూ, ఆదేవుని మార్గంలో పయనిస్తూ, పేదజనబంధువుడిగా పేరు తెచ్చుకున్నారని, ఆయన సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు అనుగ్రహంతో ఆయన కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని జీసస్ చారిటీస్ పాస్టర్ మృత్యుంజయం పేర్కొన్నారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు, కోలా ఫౌండేషన్ చైర్మన్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 40 వేలరూపాయలకు పైగా విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా కోలా ప్రసాద్ మాట్లాడుతూ, ఆప్రభువు అనుగ్రహంతో వికలాంగులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, కోలాఫౌండేషన్ సహకారంతో దివ్యాంగులకు కుట్టుశిక్షణ కార్యక్రమాలు, చేతివృత్తులలో నైపుణ్య శిక్షణఇప్పించి ఉపాధి కల్పిస్తామని, చదువుకుంటున్న దివ్యాంగులైన విద్యార్థులకు తమ ఫౌండేషన్ నిత్యం తోడ్పాటునందిస్తుందని, జీసస్ అనుగ్రహంతో అంబేద్కర్ ఆశీస్సులతో, తాను జీవించి ఉన్నంతకాలం కోలాఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ మృత్యుంజయం, కోలాప్రసాద్, క్రిస్టియన్ లైన్ అంబేద్కర్ దళితసంఘం నాయకులు అశోక్ తదితరులను వికలాంగుల సంఘం, కోలాఫౌండేషన్ సభ్యులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం దివ్యాంగులకు సంపూర్ణ ఆరోగ్యం, స్వస్థత చేకూరాలని పాస్టర్ మృత్యుంజయం ఆధ్వర్యంలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, ఫాస్టర్ మృత్యుంజయం, కోలాఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు అశోక్, మాణిక్యరావు, గంగయ్య, మనోహర్, విజయ్ కుమార్, విలియం, డాన్స్ మాస్టర్ మణి, రవి, మేరి, మార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలులి

### అంబకపల్లి మునయ్య మిద్దె మురళి




పులివెందుల : పులివెందుల ఎర్రగుడి పల్లె కాలనీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా మునేయ్య మురళి మాట్లాడుతూ మాదిగలు ఎస్సీ వర్గీకరణ దాదాపు 30 సంవత్సరాల కళ నెరవేర్చి నందుకు చంద్రబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు అలాగే మాదిగలకు ప్రతి ఒక కొత్త పథకాన్ని కూడా ప్రారంభించింది చంద్రబాబు గారే డప్పు కళాకారుల పింఛన్లు చర్మ కళాకారుల పింఛన్ ఈ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి హయాంలో వచ్చినవే అని వారు ఉన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ సభ్యులు సిద్దయ్య బ్రహ్మయ్య ఈశ్వరయ్య నరసింహులు నాగభూషణం కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు...



చక్రాయపేట : చక్రాయపేట మండల వ్యాప్తంగా పల్లెల్లో సిఎం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బయ్యమ్మగారి పల్లి,గొంది చిలేకాం పల్లి,బురుజుపల్లి,దేవరగుట్ట పల్లి నాగులగుట్ట పల్లి,బాల తిమ్మయ్య గారి పల్లెలో టీడిపి శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో చక్రాయపేట మండల ఇంచార్జీ తాళ్లపల్లె మహేశ్వర్ రెడ్డి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చంద్రబాబు నాయుడుకు మంచి ఆరోగ్యం ఇవ్వాలని దేవుని ప్రార్థించారు.అనంతరం పులివెందుల టీడిపి ఇంచార్జీ మారెడ్డీ రవీంద్రనాథ్ రెడ్డి చిలేకమ్ పల్లి లో మావుళ్ళమ్మ తల్లిని దర్శించుకున్నారు.టీడిపి కార్యకర్తలు గంగారాపు రవీంద్రా రెడ్డి,సిపి సుబ్బారెడ్డి, జి.ప్రసాద్ రెడ్డి , జి.రమణా రెడ్డి,శిద్దారెడ్డి లు ఏర్పాటు చేసిన విందు భోజనం లో పాల్గొన్నారు.ఆయన వెంట పెద్ద ఎత్తున టీడిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష..



కడప : కడప నగరంలోని 28వ డివిజన్ సాతు చెంగన్న వీధి నందు పోలేరమ్మ జాతర లో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ షఫీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, మాజీ డైరెక్టర్ కంట భరత్, నాయకులు కంటా మహేష్, సలీం, ఎం ఆర్ జి రాజగోపాల్, పుల్లయ్య, వెంకటేష్, కళ్యాణ్, చలపతి, గోపాల్ స్వామి, తదితరులు ఉన్నారు.

## సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమం జయప్రదం చేయాలి..



కడప : కడప నగర బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో సంఘాలకు అతీతంగా నిర్వహించనున్న ఉచిత ఉపనయనాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు బ్రాహ్మణపల్లె చంద్రమౌళిశర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు మీడియా ముఖంగా ఆయన వివరాలను తెలియజేశారు. శ్రీశ్రీ ఆదిశంకర జయంతిని పురస్కరించుకుని మే నెల 2వ తేదిన ఉదయం 9.56 గంటలకు ఆరుద్ర నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశమందు ఉచిత సామూహిక ఉపయనయనాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కడప నగరం శ్రీ రాజరాజేశ్వరీదేవి దేవస్థానంలో అన్ని బ్రాహ్మణ సంఘాలు ఏకమై కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించాయన్నారు. ఇందుకుతమవంతుగా సహకరించిన దాతలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారిపై శ్రీ గాయత్రి, శ్రీ రాజరాజేశ్వరీదేవి అనుగ్రహం కలగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో వారణాసి శ్రీధర్ శర్మ, పిడతల గోపాలకృష్ణశర్మ, ఆలమూరి సురేష్ శర్మ, పీవీఎస్వీ ప్రసాద్‌రావు, చరణ్, సాయిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## CMRFతో ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నాం

### శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి భూమి రెడ్డి ఉమాదేవి గారు



వేంపల్లి.. : తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి గారు అన్నారు వేంపల్లి మండలం, వేంపల్లి పటణానికి చెందిన రామడుగు పుల్లయ్య గారికి .63,024/- రూపాయలు మరియు కత్తలూరు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి నాగ తులసి రెడ్డి గారికి . 30,785/- రూపాయల చెక్కులను లబ్ధిదారుల ఇంటి దగ్గరకే వెళ్లి చెక్కులను అందజేసిన శ్రీమతి భూమి రెడ్డి ఉమాదేవి గారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి గారు పేర్కొన్నారు ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ రమణ గారు, వేంపల్లి పట్టణ కన్వీనర్ రమేష్ గారు, వేమిరెడ్డి గారు, సుబ్బారెడ్డి గారు,బొజ్జ మైసూరా రెడ్డి గారు,సతీష్ గారు, భాను కిరణ్ గారు, శివ గారు,మహేష్ గారు పాల్గొన్నారు.

## తను వ్యవహరించిన తీరు పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి..



కడప : అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగార విషయంగా తాను వ్యవహరించిన తీరుపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామిన ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా కడపలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగార విషయంగా తాను వ్యవహారించిన తీరు తప్పయితే తాను రాజకీయాల నుంచి వైదొలగుతానన్నారు. ఒకవేళ సిమెంట్ కర్మాగారం వారిది తప్పైతే ఏమి చేయాలే వారే చెప్పాలన్నారు. సిమెంటు కర్మాగార యాజమాన్యం మొత్తం వైకాపా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. సిమెంటు కర్మాగారాల యాజమాన్యాలు స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతనే బయటి వారికి ప్రాధాన్యత ఇవ్వావని, ఈ విషయంపై తాను పోరాడుతున్నానే తప్ప మరే ఆలోచనలు లేదన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే సిమెంట్ కర్మాగార యాజమాన్యాలపై పోరాటం చేస్తున్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఇలాంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని, తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానన్నారు. తాను తప్పు చేస్తే ఎలాంటి విచారణకైనా సిద్దమని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ తన పాలనా తీరుతో విశ్వగురువుగా మారారన్నారు. ఇక రాష్ట్రంలోని పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్‌ప్లాంటు, మన కొప్పర్తి, టూరిజంకు అధిక నిధులు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ శివ నాయక్, బిజెపి మహిళ నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సుప్రభాత సేవలో అనకాపల్లి ఎం.పీ



అనకాపల్లి,: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ శనివారం వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించికున్నారు.అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించి,ఆలయ అధికారులు శ్రీవారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ స్వామివారి సుప్రభాత సేవలో కుటుంబసమేతంగా పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందడం ఒక అపూర్వ అనుభూతి అని పేర్కొన్నారు.శ్రీవారి అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం,అభివృద్ధి ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు తెలియజేశారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి




చోడవరం, : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు.2024-2025 క్రషింగ్ సీజన్ లో రైతులకు 35 కోట్లు రూపాయలు బకాయిలు చెల్లించాలని ఇటీవల 5 కోట్లు బకాయిలు చెల్లించారు, మిగతా 30 కోట్లు రూపాయలు రైతు బకాయిలు, కార్మికుల జీతాలు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు జిల్లాలో గల తాండవ, ఏటి కొప్పాక షుగర్ ఫ్యాక్టరీ లను తెరిపించి నడిపిస్తామని, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ని ఆధునీకరించి నడిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా ఇచ్చిన హామీను నిలబెట్టుకోలేదు, వెంటనే ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండి నాని బాబు, ఎస్.వి.నాయుడు, పినపాత్రుని సాంబశివరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ ...



రిమాండ్ తరలించిన పోలీసులు

చోడవరం, : గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు చోడవరం ఎక్సజు సీఐ కె. వి పాపునాయుడు తెలిపారు. చోడవరంల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజ్ ఎదురుగా తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనుమానంగా సంచరిస్తున్నారని వారి వద్ద ఎండు గంజాయి ఉన్నదని మేరకు ఎక్సజు సిబ్బంది కి మధ్యాహ్నం రాబడిన ముందస్తు సమాచారం ప్రకారం ఉన్నతాధికారులు అనుమతితో రైడ్ చేసి వారి వద్ద వారి వద్ద 3. 85 కేజీల ఎండు గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కె. వి పాపునాయుడు తెలిపారు. తమిళనాడుకు లోని కోయింబత్తురు కు చెందిన ఇద్దరు వ్యక్తుల్ని ఎన్డిపిఎస్ యాక్ట్ 1985 ప్రకారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు, ఈ ఎండు గంజాయిని పాడేరు లో గుర్తుతెలియని ప్రదేశంలో 10 వేలు కు కొని వారి ప్రాంతంలో 50 వేలు కి అమ్ముతామని గతంలో ఇలా నాలుగు సార్లు రవాణా చేసినట్లు వారు తెలిపారని సీఐ కె. వి పాపునాయుడు చెప్పారు. స్టేషన్ ఎస్సై శేఖర్, హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు ఇల్లు దగ్ధం

### నష్ట పరిహారం అందిస్తాం ఎమ్మెల్యే రాజు హామీ



చోడవరం,: చోడవరం నుండి వడ్డాది వెళ్లే మార్గంలో లక్ష్మీపురం బాడవ మిల్క్ సెంటర్ వద్ద 40 సంవత్సరాలు నుండి నివాసం ఉంటున్నటువంటి మగసాల పూర్ణమ్మ, మగసాల గోవిందమ్మ, చిన్న పిల్లలతో నివాసం ఉంటూ టీ కొట్టు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా పనులు చేసుకుని తిరిగి వస్తుండగా కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణం గా కమ్మలు కి తగిలి మంటలు చెలరేగి ఆ పూరి ఇళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి అలాగే విలువ అయిన వస్తువులు కూడ దగ్ధం అయినవి సుమారు రెండు లక్షల రూపాయలు మేర ఆస్తి నష్టం జరిగింది. త్వరలోనే ముఖ్యమంత్రి ద్వార నష్ట పరిహారాన్ని అందించేల ఏర్పాట్లు చేస్తామని బాధితుల కు ఎమ్మెల్యే కెఎస్ ఎన్ఎస్ రాజు హామీ ఇచ్చారు. ఈ పూరిల్లు అగ్నికి ఆహుతి అవడం మూలాన బాధితులు నిరాశ్రయుల కావడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణనికి ముప్పు

### జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు



అనకాపల్లి, : : ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణనికి ముప్పు పొంచి ఉందని జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర ఈ-వ్యర్థల కార్యక్రమంలో సిబ్బందితో కలిసి అయన పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేసి సేకరించిన ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ పరికరాలను చెత్త బుట్టలో వేశారు అనంతరం అయన మాట్లాడుతూ మనం నివశిస్తున్న మరియు పనిచేస్తున్న పరిసరాలలో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వ్యర్థాలను నగర పాలకసంస్థ ఏర్పాటు చేసిన ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రంలో అందజేస్తే వాటిని సరైన రీతిలో రీ సైక్లింగ్ చేసి ముప్పు లేకుండా తొలగించడం జరుగుతుందన్నారు. ఇ-వ్యర్థాల సేకరణ, వాటి పునర్వినియోగం (రీసైక్లింగ్) పై ప్రజల్లో తగిన అవగాహన కలిగించడంతో పాటు వాటిని సరైన రీతిలో రీసైక్లింగ్ చేయనట్లయితే వాటి వల్ల వాతావరణానికి, మానవాళి ఆరోగ్యానికి వాటిల్లే ముప్పుపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతోందని అయన తెలిపారు.ఇ-వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగిస్తే వాటి నుంచి ఎంతో విలువైన బంగారం, వెండి, ప్లాటినం వంటి లోహాలను వెలికితీయవచ్చన్నారు. ప్రతి ఉద్యోగి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సింగిల్ ూజ్ ప్లాస్టిక్కు ప్రతి ఉద్యోగి నిషేదించాల న్నారు. ఇ-వ్యర్థాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు సిబ్బంది తొ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర మరియు ఇ-వ్యర్థాలపై ప్రతిజ్ఞ చెయించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఎలక్షన్, సి సెక్షన్ సూపరింటెండెంట్లు ఎస్.వి.ఎస్. నాయుడు, డి రాజేశ్వరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యలో అనకాపల్లి నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా




అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు అనకాపల్లిలోని ఏ డి స్కూల్ బిల్డింగ్, పూల్ బాగ్ రోడ్డు నందు దాదాపు 15 పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ ఎం ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు,7013342667, 9014770409 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు లో రిజిస్టర్ చేసుకోగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు తెలియజేశారు.

## జర్నలిస్టులకు గుడ్ న్యూస్.. 60ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టులకు రూ.4వేల పెన్షన్

### కెడబ్ల్యూజెడబ్ల్యూఏ మేనిఫెస్టోలో తొలి పథకం కంచర్ల పార్ధుబాబు జన్మదిన వేడుకల్లో ప్రారంభం




: విశాఖపట్నం : ఏప్రిల్ 18 వర్కింగ్ జర్నలిస్టులకు శుభవార్త. ఆంధ్రప్రదేశ్ లోని జర్నలిస్టుల కుటుంబాలకు పండుగ వార్త..రాష్ట్రంలోనే ప్రప్రథమంగా కంచర్లవర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ), ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ తన సంక్షేమ మేనిఫెస్టోలోని తొలి పథకాన్ని శుక్రవారం విశాఖలో గ్రాండ్ ప్రారంభించింది. కెడబ్ల్యూజెడబ్ల్యూఏ జాతీయ అధ్యక్షులు డా.కంచర్ల అచ్యుతరావు కుమారుడు పార్ధుబాబు పుట్టినరోజు సందర్భంగా 60ఏళు పూర్తిచేసుకొని ఇంకా జర్నలిస్టుగా పనిచేస్తున్న ఎవర్‌గ్రీన్ స్టార్స్ సంపాదకులు వీరాభిమన్యుడికి తొలి పెన్షన్ రూ.4వేలు అందించారు. భారతదేశంలోనే ఒక జర్నలిస్టు అసోసియేషన్ 60ఏళ్లు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేసి చరిత్ర సృష్టించింది. అంతేకాకుండా అసోసియేషన్ లో నెంబరు ప్రకటించి వాట్సప్ నెంబరు ద్వారా 60ఏళ్లు దాటిన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలు కెడబ్ల్యూజెడబ్ల్యూఏ లో రిజిస్ట్ చేయించుకోవాలని చెప్పడం ఇపుడు చర్చనీయాంశం అవుతుంది. పథకాలు ప్రకటించి అమలు చేయని ప్రభుత్వాలు ఉన్న ఈరోజుల్లో ఒక జర్నలిస్టు అసోసియేషన్ నేరుగా జర్నలిస్టు సంక్షేమం కోసం బృహత్తర పెన్షన్ పథకాన్ని ప్రారంభించి వర్తింపచేయడం నిజంగా జర్నలిస్టుల కుటుంబాలకి వరంగానేచెప్పాలి. పెద్దఎత్తున జరిగిన పార్ధుబాబు జన్మదిన వేడుకల్లో మెగా కేక్ కట్ చేసిన అనంతరం జర్నలిస్టుల పెన్షన్ పథకాన్ని డా.కంచర్ల కుటుంబ, కెడబ్ల్యూజెడబ్ల్యూఏ సభ్యులతో కలిసి డా.కంచర్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కంచర్ల మాట్లాడుతూ.. జర్నలిస్టులు కష్టాలు, బాధలు, వారి వార్తా సేకరణలోని ప్రతీ అడుగు తెలిసి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో ప్రారంభమైన అసోసియేషన్ ప్రతీ అడుగూ జర్నలిస్టుల కోసమే వేస్తుందని అన్నారు.అన్ని వర్గాలకు సంక్షేపథకాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. దానికంటే ముందుగా కెడబ్ల్యూజెడబ్ల్యూఏ ప్రారంభంలో ప్రకటించిన విధంగా తొలి సంక్షేమ పథకం జర్నలిస్టుల పెన్షన్ ను మాకు జీవితాంతం గుర్తుండిపోయే విధంగా కుమారుడు పార్ధుబాబు 17వ జన్మదినోత్సవం రోజున ప్రకటించి అమలు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. తమ కుటుంబంలోని సభ్యుల పుట్టినరోజు వేడుకల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేసే తాము నేడు జర్నలిస్టుల కోసం ప్రారంభించిన కెడబ్ల్యూజెడబ్ల్యూఏ ద్వారా జర్నలిస్టుల సంక్షేమ పథకాలు అందించే అవకాశం రావడం తన పూర్వజన్మ శుక్రుతంగా భావిస్తున్నానన్నారు. తాను కూడా మీడియాలో నిమిదేళ్లు పనిచేశానని కంట్రీ బ్యూటర్ దగ్గర నుంచి ఎడిటర్ వరకూ వార్తా సేకరణలో వడు కష్టాలు, బాధలు, గౌరవాలు, అన్నీ తాను చాలా దగ్గర నుంచి చూసిన వ్యక్తినని అన్నారు. అలాంటి జర్నలిస్టులకోసం శాస్వతంగా ఉండి పోయే విధంగా సంక్షేమం పథకాలు, ఫలాలు అందించేందుకు కెడబ్ల్యూజెడబ్ల్యూఏని స్థాపించి.. నేడు అన్ని జిల్లాలతో పాటు సుమారు 10 రాష్ట్రాల్లో విస్తరించేందుకు కార్యాచరణ సిద్దం చేశామన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో 'జర్నలిస్టులకు చేయూత' పథకం ద్వారా రెండు జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాతోపాటు విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, హైదరబాద్ ప్రాంతాల్లో అసోసియేషన్ జిల్లా యూనిట్లు ప్రారంభించనున్నామనే విషయాన్ని తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో నాల్గవ మూల స్థంబంగా వున్న జర్నలిస్టులకు ఏం చేసినా.. ఎంత చేసినా అది తక్కువేనన్నారు. తన జీవితాంతం ప్రజలకు, జర్నలిస్టులకూ సేవచేయడంలోనే సంతృప్తి పడతానని అన్నారు. కెడబ్ల్యూజెడబ్ల్యూఏ ఉపాధ్యక్షులు పి.బాలభాను మాట్లాడుతూ, అసోసియేషన్ మేనిఫెస్టోలో ప్రకటించిన అన్నిసంక్షేమ పథకాలు వరుస క్రమంలో అధ్యక్షులు డా.కంచర్ల అచ్యుతరావు అమలుచేస్తారనడానికి దేశంలో ఎక్కడా చేయని విధంగా విశాఖజిల్లా నుంచే 60ఏళ్లు నిండిన వర్కింగ్ జర్నలిస్టుకి పెన్షన్ పథకం అమలే ఒక నిదర్శనమన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, మీడియా కష్టాలు, సంతోషాల్లో అసోసియేషన్ భాగస్వాములవుతుందన్నారు. నేడు విశాఖజిల్లాలో జర్నలిస్టులకు అత్యవసర సహాయం అందుతుందంటే అది డా.కంచర్ల రూపంలోనే నని కొనియాడారు. తమ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ఆదేశాలతో జర్నలిస్టుల అభివృద్ధిలో భాగస్వాములం అవుతామని అన్నారు. తొలి పెన్షన్ గ్రహీత వీరాభిమన్యుడు మాట్లాడుతూ, తన జర్నలిస్టం కెరీర్ లో ప్రభుత్వాల ప్రకటనలు చూశాను తప్పితే.. జర్నలిస్టుల సంక్షేమం కోసే ఆవిర్భించి..జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చి తొలి జర్నలిస్ట్ అసోసియేషన్ కెడబ్ల్యూజెడబ్ల్యూఏని మాత్రమే చూస్తున్నాన్నారు. ప్రభుత్వాలు కూడా చేయని సంక్షేమం చేస్తున్న డా.కంచర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి మంచి స్థానంలో నిలబట్టడం ద్వారి అన్ని వర్గాల ప్రజలకు సముచితన న్యాయం, సంక్షేమం అందుతందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**-అంబరాన్నంటిన కంచర్ల పార్ధుబాబు జన్మదిన వేడుకలు**

కంచర్లవర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీయ ఉపాధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు కుమారుడు పార్ధుబాబు జన్మదిన వేడకలు స్వర్ణ మెలోడీస్ ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అంబరాన్ని అంటాయి. కళాకారులు, జర్నలిస్టులు కుటుంబాలు, సంఘసేవకులు, పలువరు రాజకీయనాయకుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగ పార్ధుబాబు 17వ జన్మదినోత్సవం సందర్భంగా 17 కేజీల భారీ ఎల్ఈడీ లైటెడ్ మెగా కేక్ ను మీలినియం హీరో ఉపేంద్రబాబు, కిరిటీబాబు, కంచర్ల అచ్యుతరావు కుటుంబ సభ్యుల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, డా.కంచర్ల అచ్యుతరావు ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా తూర్పునియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేస్తున్న సామాజిక సేవలు, కెడబ్ల్యూజెడబ్ల్యూఏ ద్వారా జర్నలిస్టులకు చేస్తున్న అత్యవసర సమయంలో ఆర్ధిక సేవలను కొనియాడారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ మాట్లాడుతూ, అందరివాడిగా, సమాజ సేవకుడిగా డా.కంచర్ల చేస్తున్న సేవలు నిరుపమానమన్నారు. ఇలాంటి వ్యక్తి ఉండాల్సింది ఇక్కడకాదని.. ప్రభుత్వంలో చక్కటి స్థానంలో ఉండాలన్నారు. దానికోసం టిడిపి అధినేత చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళతానని అన్నారు. అనంతరం పార్ధుబాబుకి పలువురు ట్రస్టు ప్రథినిధులు, మిలీనియం హీరో ఉపేంద్రబాబు అభిమానులు, కంచర్ల యువసేన, కంచర్ల ఉమెన్ వింగ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు సన్మానలు చేశారు. తదుపరి కళాకారులను, జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఇదే జన్మదిన ఉత్సవాల్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, కెడబ్ల్యూజెడబ్ల్యూఏ ప్రతినిధులు, గంటిమురళి, విశ్రాంత ఏడీసీపీ ఖాన్, చెన్నా తిరుమలరావు, భయ్యా శ్రీనివాసరావు, కందర్పరాథ, కంచర్ల డైరెక్టర్ యాద కుమార్, గెంబల జగదీష్, విజయ్ నిర్మాణ్ సంస్థ అధిపతి విజయ్ కుమార్, జెఎంఆర్ నెహ్రూ, ఇందిరా ప్రియదర్శిని, కంచర్ల మహిళా శక్తి సభ్యులు, యువశక్తి సభ్యులు, వివిధ సాంస్కృతిక కళాకారుల సంఘాల ప్రతినిధులు, పెద్దఎత్తున కళాకారులు, జర్నలిస్టుల కుటంబాలు,

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత...

### స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కై అందరూ కృషి చేయాలి..-

### జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్.లి







చోడవరం,ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 19 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవనాన్ని సాగించేందుకు అవసరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాల వారికి అందించాలని జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్. తెలిపారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రం చోడవరం గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కె.ఎస్.ఎన్ రాజు, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా గ్రామస్తులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, విద్యార్థులతో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి యూనియన్ బ్యాంక్ జంక్షన్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం, తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై నినదిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. మానవహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి.ఎస్. మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతో ప్రతీ నెలలో మూడవ శనివారం ఒక థీం తో కార్యక్రమం చేపడుతున్నామని, ఈ రోజు థీం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం". ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదమని కావున గ్రామంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జాగ్రత్తగా సేకరించి శాస్త్రీయంగా వాటిని నిర్వీర్యం చేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో (కియోస్క్) అందజేయాలని తెలిపారు. ఇదే స్ఫూర్తిని గ్రామస్తులు కొనసాగించి గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలని. స్వచ్ఛత కార్యక్రమంలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని తెలిపారు. శుభ్రత పై విద్యార్థులకు చిన్నతనం నుండే అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మానవాళికి ఎంతో నష్టం చేకూర్చే ఈ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని కనుక ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, శాస్త్రీయంగా వాటిని నిర్వీర్యం చేయడం పై ప్రజల్లో అవగాహన కలిగించాలని. ప్లాస్టిక్ నకు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగం తడిచెత్త, పొడి చెత్త వేరు చేయడం వాటిని క్లాప్ మిత్రులకు అందజేయడం దైనందిన కార్యక్రమంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ గ్రామస్తులందరు ఈ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఈ వేస్ట్ కలెక్షన్ స్టోరేజ్ కియోస్క్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు జిల్లా గృహనిర్మాణ అధికారి బి.శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతులు అధికారి కె. రాజేశ్వరి, ఎంపీడీఓ పి.ఆంజినేయులు, తహసీల్దార్ ఎ.రామారావు, సచివాలయ సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ, చలివేంద్రం



అనకాపల్లి,: ప్రముఖ బంగారు వర్తకులు పీలా మోహన్ రావు తను భార్య క్రీస్తు శేషులు పీలా దివ్య తేజ జ్ఞాపకార్థం మెయిన్ రోడ్ షాపు వద్ద శనివారం పేదలకు చీరలు, మజ్జిగ చలివేంద్రాన్ని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బోడ్డేడ శ్రీనివాసరావు ప్రారంభించారు. గత 15 సంవత్సరాలుగా మెయిన్ రోడ్ షాపు వద్ద ప్రతిరోజు 365 రోజులు చలివేంద్రాలు నిర్వహిస్తారు, గ్రామీణ పట్టణ ప్రజలకు దాహం తీర్చెం దుకు తన భార్య జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం చేస్తున్నామని మోహన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. డి రవి, ఎస్ చిన్ని, ఎం శంకర్, కే అచ్చినాయుడు, నాగరాజు, ఎస్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలి. దొడ్డి శ్రీను,



: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ పండుగ రోజు. సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఆయన మరెన్నో ఆనందకరమైన పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాము. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తెచ్చిన మహోన్నత నాయకుని అడుగుజాడల్లో మనందరం నడుద్దాం. మన అధినేత పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పేదలకు అండగా నిలవాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిస్తున్నాము. మన మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లోలోనూ అన్నదానం, ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ. కేక్ కటింగ్.వంటి కార్యక్రమాలు నిర్వహించాలని మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు కోరుచున్నారు.

## వి కె పి సి పి ఐ ఆర్ 2041 బృహత్తర ప్రణాళికను అమలు చెయ్యాలి

### వి కె పి సి పి ఐ ఆర్ వైస్ చైర్మన్ కె.ఎస్ విశ్వనాధన్




అనకాపల్లి,: :ఏప్రిల్ 19: విశాఖపట్నం కాకినాడ పెట్రోకేమికల్ మరియు పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ్య పట్టణ అభివృద్ధి సంస్థ (వి కె పి సి పి ఐ ఆర్ ) 2041 బృహత్తర ప్రణాళిక ను సంబంధిత అధికారులు సమానవ్యం చేసుకొని అమలు చెయ్యాలని వి కె పి సి పి ఐ ఆర్ యు డి ఎ వైస్ చైర్మన్ కె ఎస్ విశ్వనాధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వి కె పి సి పి ఆర్ 2041 బృహత్తర ప్రణాళిక అవగాహనా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృహత్తర ప్రణాళిక ముఖ్యమైన సమస్యలు పరిశ్రమలు, రోడ్లు, పోర్టుల ను కలుపుతూ అభివృద్ధి చర్యలు కోసం కావాల్సిన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నివాసిత ప్రాంతాలు, నీటి వనరులు, ప్రభుత్వ భూమి వివరాలు లీ అసోసియేట్ సౌత్ ఏసియన్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఇచ్చి బృహత్తర ప్రణాళిక లో పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు, పి సి పి ఐ ఆర్ ప్రణాళిక అధికారి, జిల్లా అటవీ శాఖ అధికారి శామ్యూల్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలు బాగుంటే- మనం బాగుంటాం

### స్వర్ణంధ్రా-స్వచ్ఛంధ్రాలో పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సంధ్యారాణి



: సాలూరు మన్యం జిల్లా.. మన చుట్టు ప్రక్కల ఉన్న పరిసరాలు బాగుంటే మనం బాగుంటామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. స్వర్ణంధ్రా-స్వచ్ఛంధ్రాలో భాగంగా మంత్రి శనివారం సాలూరు మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేసిన స్వర్ణంధ్రా-స్వచ్ఛంధ్రాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్ తల్లిదండ్రులపైనే ఉన్నదని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వమని వారికి ఎటువంటి అవసరాలు ఉన్నా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ప్రతీ మూడవ శనివారం మన ఇళ్ళు, పని చేసే కార్యాలయాలతో పాటు చుట్టుప్రక్కల శుభ్రపరచుకోవాలని కోరారు. స్వచ్ఛంధ్రాలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం ద్వారా సంపద సృష్టించడం ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూరుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛంధ్రా కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి కార్యక్రమం ప్రజల్లో అవగాహనా కలిగించేలా నెలకి ఒక్కో దినము ఎంచుకుని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

## నియామక పత్రాన్ని అందజేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



జియ్యమ్మవలస/గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, ఏప్రిల్ 19 కురుపాం నియోజకవర్గంలో గలఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో శనివారం కొమరాడ మండలానికి చెందిన బట్టివానివలస గ్రామ అంగన్వాడి కేంద్రంలో మినీ అంగన్వాడి కార్యకర్తగా నియమింపబడిన ఊయక లత కు ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, నాయకులు రాఘవ, శ్రీకర్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com